వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శనివారం11, ఆగష్టు, 2023 16 పేజీలు

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# సిపిఎస్‌తో నష్టం

రేపు ఛలో హైద్రాబాద్‌కు పిలుపు

ఓపిఎస్ పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్

ప్రభుత్వ హామీ అమలుకు డిమాండ్




2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్
కొంత కాలంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోరు సాగిస్తున్నారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో ఆయా శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రయోజనం కలిగింది. పరిస్థితులను గమనిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరోమారు సిపిఎస్ రద్దుకై ఉద్యమం చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12న ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు.

## హైవేపై ప్రయాణికుల అవస్థలు



14లో..

మేడారం మీదుగా నడుస్తున్న బస్సులు, పెద్ద వాహనాలు
పసరా నుండి తాడ్వాయి మధ్యలో నడవని వాహనాలు
గుండ్లవాగు వంతెనకు పగుళ్ళతో పొంచిఉన్న ప్రమాదం
మరమ్మత్తులు చేస్తేనే మళ్ళీ రవాణాకు వెసులుబాటు
20 రోజులుగా బస్సులు నడవక ఆర్టీసీకి ఎంతో నష్టం

మేడారం, ప్రభాతవార్త : హైవేపై వాహనాలు నడవకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కుండపోత వర్షాల కారణంగా పసరా సమీపంలోని గుండ్లవాగు వంతెనకు కృంగింది. జలగలంచ వంతెనపై రోడ్డంతా కొట్టుకుపోయింది. దీంతో హైవే రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో అధికారులు కదిలారు. జలగలంచ వంతెనపై రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తు పనులు చేపట్టారు. కానీ గుండ్లవాగు వంతెనకు ప్రమాదం పొంచి ఉంది.

ములుగు, ప్రభాతవార్త : విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖలకు కేటాయించిన గ్రామ రెవెన్యూ సహాయకులు, రెగ్యులరైజ్ చేసిన 67 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ విధులను బాధ్యతా యుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

## విఆర్ఏలు, జేపిఎస్‌లు విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి



8లో..

## మళ్లీ రోడ్డెక్కిన పొనుగోడు విద్యార్థులు

ఉపాధ్యాయులు కావాలంటూ గూడూరులో రాస్తారోకో



8లో..

## జంగేడు టూ గొర్లవీడు రహదారికి బ్రేక్ !



16లో..

ఇటీవల కురిసిన భారీ వర్షానికి తెగిపోయిన రోడ్డు
తాత్కాలిక మరమ్మత్తు చర్యలు చేపట్టని అధికారులు, పాలకులు
రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాల ప్రజానీకం

# సిపిఎస్‌తో నష్టం

(మొదటి పేజీ తరువాయి..)

పది రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్(టిఎస్‌సిపిఎస్‌ఈయు) పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ఏకైక లక్ష్యంతో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అనే నినాదంతో జూలై 16 నుండి 31 వరకు బస్సు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు స్పందించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 3 నుండి 6 వరకు జరిగిన శాసనసభ సమావేశాల్లో సానుకూలంగా స్పందించారు. పలు రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం కొనసాగుతున్నందున ముఖ్యమంత్రి తప్పనిసరిగా తెలంగాణలో కూడా అమలు చేస్తారని ఆ సంఘం నాయకులు భావిస్తున్నారు. అయినప్పటికీ పట్టు వదలని విక్రమార్కులుగా టిఎస్‌సిపిఎస్‌ఈయు నాయకుల పోరు కొనసాగిస్తున్నారు. ఆ సంఘం రాష్ట్ర భాద్యులు స్నితప్రజ్ఞ, నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 2004, సెప్టెంబర్ 1 నుండి ఉద్యోగంలో చేరిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ బలవంతంగా సిపిఎస్ విధానంలోకి నెట్టివేయబడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో 1.20 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ విధానంలో ఉన్నారు. రద్దు చేయకపోతే ఎంతగానో నష్టపోనున్నారు. సిపిఎస్/పిఎఫ్‌ఆర్‌డిఎ చట్టం ప్రకారం ఉద్యోగులు స్వంత వేతనం నుండి ప్రతి నెలా 10 శాతం వేతనం మినహాయించుకుని షేర్ మార్కెట్‌లో పెడతారు. ఈ మార్కెట్ ఒడిదుడుకుల ద్వారా వచ్చిన డబ్బులు మాత్రమే ఉద్యోగికి ఇవ్వబడుతుంది. ముఖ్యంగా రిటైర్మెంట్ తరువాత బెనిఫిట్స్ అందుతాయి. పాత పెన్షన్ విధానంలో హెల్త్ కార్డు, పిఆర్‌సి డిఎ పెరుగుదల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. సిపిఎస్ విధానంలో సదరు ప్రయోజనాలు లేవు. ఈ మధ్య కాలంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయి. 2017 నుండి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆందోళనలు చేస్తున్నారు. టిఎస్‌సిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో హైద్రాబాద్, నిర్మల్, గజ్వేల్‌లో లక్ష మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులతో జన జాతర, ఆయుధ ధర్మదీక్ష, జనగర్జన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన దీక్షలు కూడా చేపట్టారు. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నారు. ఛలో హైద్రాబాద్ ద్వారా ఓపిఎస్ సాధనకు ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఐక్యంగా ముందుకు రావాలని సంఘ నాయకులు కోరుతున్నారు. ఓపిఎస్‌తో ఉద్యోగి మృతి చెందిన ఒక్క రోజులోనే అతనికి సంబంధించిన అన్ని బెనిఫిట్స్ క్లెయిమ్ అవుతాయి. సిపిఎస్ విధానంలో క్లెయిమ్ చేసుకునే విధానం తెలుసుకునేందుకే సమయం పడుతుందని పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు. అత్యవసర సమయంలో ఆదుకునే జిపిఎఫ్ సదుపాయం లేకుండా పోతుంది. సిపిఎస్ రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని కేంద్ర ఆర్థిక శాఖ కూడా తేల్చి చెప్పింది. అయినప్పటికీ గత ఏడు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ఆశించిన ఫలితం దక్కడం లేదు. ఉద్యోగి తన జీవితంలో పదవీ విరమణ అనంతరం ఎవరిపై ఆధారపడకుండా ఉండేందుకు ప్రవేశపెట్టిన పెన్షన్ అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2001-02 బడ్జెట్ సమావేశాల్లో అప్పటి ఎన్‌డిఎ ప్రభుత్వం ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్‌లో మార్పు చేసేందుకు బికె భట్టాచార్య నేతృత్వంలో హైపవర్ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ ప్రతిపాదనల మేరకు 23 ఆగస్టు, 2003న ఆమోదించారు. సదరు ప్రతిపాదనలకు అనుగుణంగా డిసెంబర్ 2003లో పిఎఫ్‌ఆర్‌డి బిల్లును ప్రవేశపెట్టి అమోదించారు. పీఎఫ్‌ఆర్‌డి ప్రకారం జనవరి 1, 2004 నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉద్యోగస్తులకు నూతన పెన్షన్ విధానం(జాతీయ పెన్షన్ పథకం) అమలులోకి తీసుకువచ్చారు. 2013లో యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంట్‌లో పీఎఫ్‌ఆర్‌డిఎను చట్టంగా మార్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రభుత్వ పెన్షన్ సంస్కరణల్లో భాగంగా అప్పటి వరకు ఉన్న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ జీవో 653, 654, 655 ప్రకారం 23 సెప్టెంబర్, 2004 ప్రకారం 1 సెప్టెంబర్, 2004న ఉద్యోగంలో చేరిన వారికి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నాటి నుండి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల మెడకు చుట్టుకుంది. 2004కు ముందున్న వారు పెన్షన్‌ను పొందుతున్నప్పటికీ ఆ తరువాత ఉద్యోగంలో చేరిన వారు పెన్షన్‌కు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ఇదే సరైన సమయమంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళనకు సిద్ధమై ఈ నెల 12న ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. టిఎస్‌సిపిఎస్‌ఈయు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గునగంటి నర్సింహరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసేంత వరకు పోరు సాగించాలని, ప్రభుత్వం శాసనసభలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలివచ్చి ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## 30లీటర్ల గుడుంబా స్వాధీనం కేసు నమోదు

మంగపేట ఆగస్టు10, ప్రభాతవార్త

మంగపేట మండలంలో గుండుబా సరఫరా చేస్తున్న వారిని పోలీసులు నిత్యం పోలీసులు పట్టుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అదే విధంగా కమలాపురంలోని ఆటో స్టాండ్ సమీపంలో ఎస్ఐ రవికుమార్ తన సిబ్బందితో కలిసి గురువారం ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఒక బ్యాగును పట్టుకుని వెళ్ళుతుండగా అనుమానం వచ్చి దానిని తీసి చూడగా దానిలో 30లీటర్ల గుడుంబా ఉన్నదని వారి వివరాలు అడగ్గా భుక్య లక్ష్మణ్, పోరిక వినోద్ అని తెలిపారని వీరు ఇద్దరిదీ కమలాపురం అని ఎస్ఐ తెలిపారు. వీరు ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా**





కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మైదానాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. వేడుకలు నిర్వహణపై గురువారం కలెక్టర్ పట్టణంలోని ప్రగతి మైదానం, హేమచంద్రాపురం లోని పోలీస్ మైదానాన్ని పరిశీలించారు. వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షేమ శాఖల అధికారులు, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైదానంలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, ఏఎస్పీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కోలిండియా అనుబంధ బొగ్గుసంస్థల డైరెక్టర్లతో సీఎంపీఎఫ్‌వో కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

కోలిండియా అనుబంధ అన్ని బొగ్గు సంస్థల డైరెక్టర్స్ (పర్సనల్)తో సీఎంపీఎఫ్‌వో కమీషనర్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం పాల్గొన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి డైరెక్టర్ బలరాం సీఎంపీఎఫ్‌వో కమిషనర్ మిశ్రాతో మాట్లాడారు. కోలిండియా అనుబంధ అన్ని బొగ్గు సంస్థల డైరెక్టర్లతో దేశ వ్యాప్తంగా బొగ్గుగని ఉద్యోగులందరూ వారివారి సీఎంపీఎఫ్ బ్యాలెన్స్ వివరాలను తెలుపుటకు, ఆ పోర్టల్ అందరికీ అందుబాటులో తెచ్చుటకు కోల్ కంపెనీలు ఇవ్వాల్సిన సభ్యుల వివరాలను పొందుపర్చేందుకు కావాల్సిన ఉద్యోగుల వివరాలను గురించి ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సింగరేణి ఇపనపటికే 93 శాతం ఉద్యోగుల పూర్తి వివరాలను ఇచ్చారని ఇదే విధంగా కోలిండియా అనుబంధ సంస్థలు కూడా ఇచ్చినట్లైతే అతి త్వరలో పోర్టల్ ఏర్పాటు పూర్తి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తో పాటు జీఎం బసవయ్య, ఏజీఎంలు శ్రీనివాసరావు, ముకుంద సత్యనారాయణలు పాల్గొన్నారు.

## పోలీసుల చేతికి చిక్కిన చోరుడు



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ఎస్సై తన సిబ్బందితో బుధవారం సాయంత్రం ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులును చూసి సదరు వ్యక్తి సంచి పట్టుకొని ఆటో నుంచి దిగి పారిపోతుండగా వెంబడించి అతన్ని పట్టుకున్నారు. అనంతరం అతన్ని ఫింగర్ ప్రింగ్ డివైస్ ద్వారా చెక్ చేయగా అనిశెట్టిపల్లికి చెందిన అతని పేరు తంబల్ల నితిన్ అలియాస్ రాజుగా గుర్తించారు. అతని ఇంటికి వెళ్లి సోదా చేసి చోరీ సొత్తు అయిన కొన్ని బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. గతంలో ఇతనిపై సిద్దిపేట, కరీంనగర్, కొత్తగూడెం జిల్లాల్లో నమోదైన 13 కేసుల్లో జైలుకెళ్లి ఐదు నెలల క్రితం విడుదల అయ్యాడు. ఇతనిపై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షిట్ నమోదు కాబడింది. జైలు నుంచి విడుదలైన తర్వాత మరలా ఇతనిపై 20 కేసులు నమోదు కాబడ్డాయి. ఇతనిపై రైల్వేలో 13 కేజులు, లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో 2, చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో 3, సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో 2 కేసులు నమోదైంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్పీ వివరించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, విజయవాడ రూట్‌లో తిరిగే రైళ్లలో రాత్రి సమయాల్లో ఎక్కి ప్రయాణీకులు నిద్రించిన తర్వాత వారి బ్యాగులను చోరీ చేసి వాటిలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించేవాడు కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను రెక్కీ చేసి చోరీలకు పాల్పడుతు చోరీ సొత్తును ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల్లో తాకట్టుపెట్టి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డాడు. రైల్వే కేసుల్లోని 23.7 తులాలు బంగారు సుమారు రూ.14,22,000, జిల్లా కేసులకు సంబంధించి 9.6 తులాలు బంగారు ఆభరణాలు విలువ రూ.5,76,000, 187 తులాల వెండి ఆభరణాలు సుమారు రూ.1,40,000 స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇంకా తాకట్టులో ఉన్న చోరీ సొత్తు సుమారు 11,75 తులాల బంగారం రూ.7,05,000 రికవరీ చేయాల్సి ఉంది. మొత్తం చోరీ సొత్తు విలువ రూ.28,43,000. ఇతనిని జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగింది. నింధితుడిని పట్టుకున్న ఎస్సైలు ప్రవీణ్, సుమాన్, సంతోష్, రాజమౌళి, హెడ్ కానిస్టేబుళ్లు రమణ, రఘు రామిరెడ్డిలను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రెహమాన్, సీఐ రమాకాంత్, ఎస్సైలు సంతోష్, రాజమౌళి పాల్గొన్నారు.

## శిక్షణ ముగించుకున్న డీడీఆర్ఎఫ్

భద్రాచలం, ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో 50 మంది భద్రాచలం పోలీసు సిబ్బందైన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిడిఆర్ఎఫ్), భద్రాచలం టౌన్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ, వరదలలో చిక్కుకొని నీళ్లు త్రాగి ప్రాణపాయస్థితిలో ఉన్న వారికి ఏ విధంగా ఫస్ట్ ఎయిడ్ చేయాలో తర్ఫీదు ఇవ్వడం జరిగింది. శిక్షణ ఇచ్చుటకు ఎన్‌డీఆర్ఎఫ్ టీం నుండి సత్యనారాయణ ఇన్‌స్పెక్టర్, వారి సిబ్బంది, అదేవిధంగా సిపిఆర్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా డాక్టర్ చైతన్య, మధులతో శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిడిఆర్ఎఫ్) ఏర్పాటు చేసి గురువారం శిక్షణను పూర్తి చేసుకోవడంతో పాటు వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్కర పరిస్థితులలో సహాయ సహకారాలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డీడీఆర్ఎఫ్) బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఏఎస్పీ పరితోష్ పంకజ్ వెల్లడించారు. అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాల బారిన పడిన వారిని రక్షించేందుకు జిల్లా పోలీసు శాఖలో పనిచేసే 18 మందికి ప్రత్యేకంగా ఎన్‌డీఆర్ఎఫ్ వారితో శిక్షణను ఇప్పించి, ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బృందానికి రెస్క్యూ ఆపరేషన్ చేయడానికి ఉపయోగించే అన్ని రకాల పరికరాలను అందించడం జరిగింది. ఇందులో భాగంగానే ముఖ్యంగా వరదలు సంభవించి నప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగించే 12 మంది సామర్థ్యం గల ఇన్‌ల్ఫాటబుల్ రబ్బర్ బోట్(ఐఆర్‌బీ) అందించి దీనిపై పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ బృందం భద్రాచలం ఏ ఎస్పీ ఆధ్వర్యంలో నిరంతరం అందుబాటులో ఉంటుంది. విపత్తుల సమయాల్లో పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియ జేయడానికి ఇటీవల సంభవించిన వరదల సమయంలో పోలీసులు చేపట్టిన చర్యలే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజురెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, కొత్తగూడెం 1 టౌన్ ఎస్ఐ ఎస్ఐ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ సుమంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి**
**టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**
**ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్**
**సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు**



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
అంగన్‌వాడీ టీచర్స్, మినీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి, సిపిఐ ల ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, యూనియన్ రాష్ట్ర నాయకురాలు కృష్ణకుమారి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మీనా కుమారి, పార్వతిలు మాట్లాడుతూ 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ అనేక రకాల డ్యూటీలను బిఎల్‌ఓలుగా మరియు 14 రికార్డులను ఆన్‌లైన్ సేవలతో అనేక రకాల సేవలు చేస్తూ కేవలం రూపాయలు 13,500 లకు అంగన్‌వాడీ టీచర్స్, మిటీ టీచర్స్‌కు, ఆయాలకు 7800 రూపాయలు చెల్లిస్తూ శ్రమదోపిడి చేస్తున్నారని తెలిపారు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పదోన్నతులు కల్పించాలని, గ్రేడ్ 2, సూపర్ వైజర్ పరీక్షలకు వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని, సీనియారిటీ ప్రకారం ప్రమేషన్‌లు, వేతనాలు ఇవ్వాలని, గ్రాట్యూటి ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ. 10 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మరణించిన టీచర్లకు, హెల్పర్లకు రూ. 10 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని, దహసన సంస్కారాలకు రూ. 30 వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మినీ అంగన్‌వాడీ సెంటర్లను అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చాలని, భవనాలు, త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం కలి ్పంచాలని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రద్దు చేసిన టిఏ, డీఏలు 2016 సంవత్సరం నుండి చెల్లించాలని పేర్కొన్నారు. సెంటర్లను బలోపేతం చేయాలని, సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5 జి హై స్పీడుతో కూడిన సెల్ ఫోన్లు అందించాలని, ఇంటర్నెట్ బిల్లులు ప్రభుత్వమే చెలి ్లంచాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా సెంటర్ అద్దెలు చెల్లించాలని, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని, గుర్తింపు కార్డులు జారీ చేసి, కనీస వేతనం రూ. 26000 లు చెల్లించాలని తెలిపారు. ఈ నెల 17,18 తేదీలలో 36 గంటల నిరాహార దీక్షలు జరుగుతుందని, అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే సమరశీల ఉద్యమాలకు సైతం వెనుకాడబోమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు జక్కుల ఐలయ్య, శ్యాం సుందర్, అంగన్‌వాడీ టీచర్స్, మినీ టీచర్స్, ఆయాలు, క్రిష్ణ కుమారి, మీనా కుమారి, పార్వతి, సమ్మక్క, అరుణ, రోజా రాణి, రాజేశ్వరి, శారద, దీప, చెన్నమ్మ, దేవమణి, సుజాత, సమ్మక్క పాల్గొన్నారు.

## ఆగస్టు 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**
ఆగస్టు 12వ తేదీన టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు లో హైదరాబాద్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నర్సంపేట ఉద్యోగ ఉపాధ్యాయులందరిని టిఎస్‌సిపిఎస్‌ఈయు మండల కార్యదర్శి పి.శ్యామ్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లయ్య కోరారు. ఇట్టి కార్యక్రమం హైదరాబాద్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మధ్యాహ్నం 3 గంటలకు జరుగనున్నందున, ఇట్టి కార్యక్రమానికి నర్సంపేట గెస్ట్ హౌస్ నుండి నర్సంపేట డివిజన్ ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి ఓపిఎస్ సాధన దిశలో పయనించడానికి నర్సంపేట డివిజన్లోని వున్న ఉద్యోగ ఉపాధ్యాయులందరూ 10 గంటల వరకు గెస్ట్ హౌస్ వద్ద మీకు ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హైదరాబాద్‌కు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అక్రమంగా తరళిస్తున్న పీడీఎఫ్ బియ్యం పట్టివేత



**దుగ్గొండి, ఆగస్టు 10, ప్రభాతవార్త**
అక్రమంగా తరళిస్తున్న పీడీఎఫ్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసు కుంది. దేశాయిపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి దామోదర్ అక్రమంగా పీడీఎఫ్ రైస్ బియ్యాన్ని తరళిస్తుండగా దుగ్గొండి పోలీసు వారు వారిని పట్టుకొని కేసు నదోము చేశారు. తనతో పాటు మరో ఇద్దరు అనుచరులు ఉన్నారు. పుట్టుకున్న బియ్యం దాదాపు 20 కింటాన్ల పీడీఎఫ్ రైస్‌ను దేశాయిపల్లి క్రాస్ వద్ద పట్టుకున్నట్లు ముగ్గురి మీద కేసు నమోదు ఎస్‌ఐ చేసినట్లు వారు తెలిపారు.

## సిబ్బందిపై దాడి అమానుషం



**నల్లబెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త**
రేలకుంట గ్రామపంచాయతీలో మల్టీపర్పస్‌గా విదులు నిర్వహిస్తున్న సిబ్బంది కూచన కిషన్‌పై దాడి చేయడం అమనుషమని పంచాయతీ సిబ్బంది గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సైతం ప్రజల్లో ఒకరని గమనించి సోదరభావంతో ఉండాలే తప్పా వారిపై దాడిచేయడం అమానుషమని అలా దాడి చేసిన వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించి మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి, లింగయ్య, వెంకటేశ్వర్లు, రమ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త**
ప్రముఖ సినీ నటుడు ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో గురువారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా ఇప్పటి వరకు 3వేల మందికి పైగా చిన్న పిల్లలకు గుండె సంబందిత అపరేషన్లు చేయించి తన సేవా గుణాన్ని చాటుకున్నారన్నారు. ఇలా మరోన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ఇంద్రు, సుమన్, ప్రవీణ్, ప్రశాంత్, పవన్, నాగరాజు, రాకేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్

**రూ.3 లక్షల 3 వేలు సిఎంఆర్ఎఫ్**



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
ములుగు జడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో గురువారం జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మంగపేట, తాడ్వాయి మండలాలకు చెందిన 11 మంది లబ్దిదారులకు రూ. 3 లక్షల 3 వేల 500 లు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ సిఎం సహాయ నిధి నుండి వేలాది మందికి ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ సిఎంఆర్ఎఫ్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, మంగపేట, తాడ్వాయి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, దండుగుల మల్లయ్య, ఆత్మ చైర్మన్ దుర్గం రమణ, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు విజయ రాం నాయక్, కో సభ్యురాలు వలీయాబీ నాయకులు కోకిల మహేష్, సర్పంచ్ ఆలం రామ్మూర్తి, మల్లారెడ్డి తదితరులు పాల్గొనగా, చెక్కులు పొందిన వారిలో చెంద్రయ్య, వెంకట్ రావు, మని కుమార్, పార్వతమ్మ, మహేందర్ రెడ్డి, ప్రసాద్, సత్యమ్మ, నాగేశ్వర్ రావు, రజిత, కవిత, విజయ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చోరేలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దోంగ అరెస్టు

**సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్ భారీ**

**వరంగల్ క్రైం ఆగష్టు 10 ప్రభాతవార్త:**
తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దోంగతో పాటు చోరీ సొత్తును కొనుగోలు చేసినందుకు మరో ముగ్గురు నిందితులను మడికొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి 7లక్షల రూపాయల విలువగల 103 గ్రాముల బంగారు, 824 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు, రెండు ఐప్యాడ్లు, 19వేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్ భారీ వివరాలను వెల్లడిస్తూ ప్రధాన నిందితుడు కూలీ చేసేవాడు గతంలో తన అన్నయ్యతో కలిసి కడప జిల్లాలో ఎర్రచందనం, కరెంట్ తీగలను చోరీ చేసేవాడు. నిందితుడిపై ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ పోలీసులు పీడీయాక్ట్ క్రింద జైలుకు తరలించారు. విడుదలైన నిందితుడు జైలు నుండి బయటికి వచ్చాక ఆంధ్రలో చోరీలకు పాల్పడితే గుర్తిస్తారని, గత నెల జూన్ మాసంలో కాజీపేట తిలకనగర్ నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. పగటి వేళల్లో బోగ్గు కాల్చేవాడు రాత్రి సమహాల్లో తాళం వేసి వున్న ఇండ్లను గుర్తించి తాళం పగులగొట్టి ఇంటిలోని బంగారు, వెండి, ఇతర వస్తువులను చోరీ చేస్తూ మొత్తం ఆరు దొంగతనాలకు పాల్పడ్డాడు గురువారం మడికొండ ధర్మసాగర్ మార్గంలోని పెద్దమ్మ గుడి వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానస్పదం కనిపించిన నిందితుడుని పోలీసులు కనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారు ఆభరణాలు గుర్తించి అదుపులోకి తీసుకోని విచారించిగా నేరాన్ని అంగీకరించడంతో పాటు ఇతను ఇచ్చిన సమాచారంలో మిగితా ముగ్గురు నిందితులను అరెస్టు చేసి బంగారు, వెండి, ట్యాబ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కాజీపేట ఏసిపి డేవిడ్ రాజు, మడికొండ, కాజీపేట ఇన్స్పెక్టర్లు వేణు, రాజు, ఎస్.ఐలు రాజబాబు, దివ్యా, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషాపా, ఎ.ఎస్.ఐ చంద్రమౌళి, కానిస్టేబుల్ విజయ్, నాగేశ్వరావు, వెంకటస్వామి, మంగీలాల్, ఐటీకోర్ కానిస్టేబుల్ నగేష్ లను డిసిపి అభినందించారు.



# మాదారం గ్రామంలో మాజీ మంత్రి దుద్దిళ్ల పల్లెనిద్ర

**మహాముత్తారం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలోని మాదారం గ్రామంలో మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పల్లెనిద్ర చేపట్టారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్లె నిద్ర చేశారు. అంతకు ముందు ఆయా వాడల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు కోట రాజబాబు, ఎస్టీఎస్సీ సెల్ అధ్యక్షులు సమ్మయ్య, రమేష్, జడ్పీటీసీ లింగమల్ల శారద, ఎంపీపీ రత్నం సుభద్ర, పంతకాని సమ్మయ్య, ఆదివాసి నాయకపోడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచందర్, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, ఎంపీటీసీ తోలం వెంకటేష్, ఆదివాసీ నాయకులు అనుప వెంకటయ్య, కండెల శ్రీను, తైనేని సంతు, శ్రీనివాస్, బొందయ్య, రఘుపతి, గట్టయ్య, సమ్మయ్య, రాకేష్, సంపత్‌లు పాల్గొన్నారు.

# కమలాపురం రెండు ఆలయాలల్లో దొంగతనం

**సాయిబాబా ఆలయంలో హుండీని ఎత్తుకెళ్ళిన దొంగలు**

**ఆలయంలో సీసీ కెమెరాల ధ్వసం**

**పోలీసులకు తలనొప్పిగా మారిన దొంగతనాలు**





**మంగపేట ఆగస్టు10, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. కమలాపురంలో వరుస దొంగతనాలు పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గురువారం తెల్లవారు జామున కమలాపురంలోని సాయిబాబా ఆలయంలో తలుపులు, తాళాలు పగులగొట్టి సుమారు 2కి ్వంటాలు బరువు ఉన్న హుండీని ఎత్తుకెళ్ళారు, సీసీ కెమెరాలను ధ్వసం చేశారు. రామాలయంలో దొంగలు పడి హుండీలను పగులగొట్టి డబ్బులను ఎత్తుకెళ్ళారు. ఈవిషయం తెలుసుకున్న మంగపేట ఎస్ఐ రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన పరిసరాలను పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మంగపేట మండలంలో నూతనంగా ఎవరు ఎస్ఐలుగా వచ్చిన వారికి మొట్టమొదట



దొంగతనాలే ఎదురవుతాయి బిల్ట్ ఫ్యాక్టరీ కాళీ కావడంతో స్థానికంగా ఉన్న దొంగలు గ్రామాలల్లో [illegible] దోచుకుంటున్నారు. వారిపై ఎన్ని కేసులు పెట్టినా లెక్క చేయడం లేదు. గురువారం రాత్రి కొందరు దొంగలు సాయిబాబా ఆలయంలోకి ప్రవేశించి గడ్డ పలుగులతో తలుపులకు ఉన్న తాళాలను పగులగొట్టి గుడిలోకి ప్రవేశించి సీసీ కెమెరాలకు మొఖం కనిపించకుండా చొక్కాలు అడ్డుపెట్టుకుని సీసీ కెమెరాలు ధ్వసం చేశారు. అక్కడే ఉన్న భారీ హుండీని లాక్కుని గుడి వెనుక గోడమీద నుండి పడేసి ఎత్తు కెళ్ళారు. అనంతరం రామాలయంలోకి గేటు దూకి ప్రవేశించి హుండీని పగుల గొట్టారు. దానిలో ఉన్న డబ్బును ఎత్తుకెళ్ళారు. వీరు స్థానిక దొంగలే అని స్థానికులు తెలుపుతూన్నారు. ఈవిషయం తెలుసుకున్న ఎస్ఐ రవికుమార్ ఉదయాన్నే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సాయిబాబా ఆలయంలో దొంగలు ఎటునుండి వచ్చారు హుండీని ఎటు తీసుకు వెళ్ళారు సీసీ కెమెరాల్లో ఏవిధంగా ఉంది అన్ని కోణాల్లో పరిశీలించారు. పరిసరాలను క్షుణ్ణంగా చూశారు. ఆలయంలో బీరువాను పగులగొట్టారు. దానిలో ఏమి పోయాయా తెలియాల్సి ఉంది. అదే విధంగా రామాలయంలో హుండీని పగులగొట్టి డబ్బులు ఎత్తుకెళ్ళారు. అక్కడ కూడా పరిశీలించారు పూజారులను, ఆలయ కమిటీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పద్మశాలి ఆత్మగౌరవ పోస్టర్ల ఆవిష్కరణ

**బోథ్,ప్రభాతవార్త:**

మండలంలో గురువారం పద్మశాలీ మండల సంఘం ఆధ్వర్యంలో చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధ బేరి పోస్టర్ల ఆవిష్కరణ జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ చేతులు మీదుగా పోస్టర్‌లు ఆవిష్కరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సదాశివ్, పట్టణ అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల వెంకటేష్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**బోథ్, ప్రభాతవార్త:**

వచ్చే నెల9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్ తెలిపారు. ఈసందర్భంగా గురువారం బోథ్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రాజీకి ఉన్న కేసులను అదే విధంగా ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ చేసే విధంగా న్యాయవాదులు సహకరించి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు సుభాష్, అంగద్ కేంద్రే, ఆడెపు హరీశ్, కుమ్మరి విజయ్‌కుమార్, విక్రమ్‌సింగ్, జమీర్‌ఖాన్, రాథోడ్ ప్రతిమ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**బోథ్, ప్రభాతవార్త:**

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన ఉరే రాములు కొన్ని రోజుల క్రితం మరణించారు. గురువారం వారి కుటుంబ సభ్యులను ఎంపీపీ తులశ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే చింతలబోరి గ్రామంలో ఇటీవలే మరణించిన యువకుడు కేంద్రె నితీష్ కుటుంబాన్ని కూడా పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, నక్కలవాడ సర్పంచ్, విజయ్, ఎంపీటీసీ, జుగాదిరావు, బాపురావు, ఈశ్వర్, హరీష్, సందీప్, శరత్, రోహిదాస్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఈ సహాయం ఉన్న 100కు కాల్ చేయాలి

**-ఏఎస్పై బి. సురేందర్**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

ప్రజలకు ఈ సహాయం ఉన్న 100కు కాల్ చేయాలని ఏఎస్పై బి.సురేందర్ అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గురువారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా దేవాపూర్ గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు మోటార్ వాహనాల చట్టాల గురించి ముఖ్యంగా హెల్మెట్ ధరించడం గురించి వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా ఇంటింటా చెట్లు నాటడం, వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్లా, పోలీసు సిబ్బంది,ఏఎస్పై బి. సురేందర్, ఆర్ ప్రహ్లాద్, హెడ్ కానిస్టేబుల్ ఏ రాంరెడ్డి, మనోజ్, కానిస్టేబుల్, గ్రామస్తులు పాల్గొన్నారు.






## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి

**కాటారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**



నిరుపేదలకు ప్రభుత్వం సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడం కోసం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలనియూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కడారి విక్రమ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మీసేవ కేంద్రాల్లో కుల, ఆధాయ ధృవీకరణ పత్రాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండవసారి అధికారంలోకి వస్తే నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించుకోవడం కోసం రూ. 5 లక్షలు అందిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 5 లక్షలకు బదులుగా రూ. 3 లక్షలు ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. అలాగే ఏలాంటి ప్రచారం చేయకుండా దరఖాస్తులను ఆహ్వానించడం ఏమిటన్నారు. ప్రభుత్వం ఈ విషయంలోపునరాలోచన చేసి వెంటనే గడువు తేదీని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## కొత్తరేషన్ కార్డులు ఇవ్వరేం.!

**- యువ మోర్చా నాయకులు బండ శ్రీకాంత్ పటేల్**

**మహాముత్తారం, ఆగస్టు 10, ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల నుంచి ఇప్పటి వరకు రేషన్‌కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని యువ మోర్చా నాయకులు బండ శ్రీకాంత్ పటేల్ ఆరోపించారు. గృహ లక్ష్మీ పేరు మీద మూడు లక్షలు ఇస్తామనిచెప్పి అందులో రేషన్‌కార్డు అప్లికేషన్ పెట్టమని అడుగడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో ఇలాంటి స్కీమ్స్‌లు పెట్టి ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారని ఆయనమండిపడ్డారు.

## 152 మంది ముస్లీం మైనార్టీలకు లక్ష మంజూరుకు ప్రతిపాధన

**- మండల ఎంపీపీ బాన్సోడ రాణీబాయి**


**మహదేవపూర్ (కాటారం), ఆగస్టు 10, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మైనారీస్ట బంధు పథకం ద్వారా మండలంలోని 152 మంది ముస్లీంనిరుద్యోగ యువతకురూ. లక్ష రూపాయలు మంజూరు చేయాలని ప్రతిపాధనలు పంపిణీలు మండల ఎంపీపీ బాన్సోడ రాణీబాయి తెలిపారు. భూపాలపల్లి జిల్లా మొత్తంగా మహాదేవపూర్‌లోనే అత్యధికంగా ముస్లీంలు ఉన్నారని, జిల్లాలో ఎక్కువ మొత్తం మైనారీస్ట బంధు మహదేవ్‌పూర్‌కే కేటాయించాలని మంత్రి సత్యవతిరాథోడ్, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. మహాదేవపూర్‌లో 118 మందికి కాళేశ్వరంలో 14 మందికి అన్నారంలో 6గురికి, రాపల్లికోటలో 5గురికి అంబట్‌పల్లిలో ఇద్దరికి, సూరారంలో ఇద్దరికి, యాన్కపల్లిలో ఇద్దరికి మైనార్టీ బందు ఇవ్వాలని ప్రతిపాధనలు పంపినట్లు ఎంపీపీ స్పష్టం చేశారు.

## పలు కుటుంబాలకు శ్రీధర్‌బాబు పరామర్శ

**మహాముత్తారం, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

మండలంలోని జీలపల్లి లింగాపూర్, పార్లపల్లి, గ్రామాల్లో తడండ్ల బొందమ్మ, ఎల్లాది లచ్చక్క, కాపుల మల్లయ్య, పోలం బుచ్చ్య, ఒరిగెల సురేష్‌లు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు ఆయన వెంట ఉన్నారు.



# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళుదాం

**-బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

**ప్రభాతవార్త- హన్మకొండ:**

రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ హంటర్‌రోడ్డులోని వేదా ఫంక్షన్‌హాల్‌లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అధ్యక్షతన బిజెపి పార్లమెంట్ ప్రవాస యోజన (ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సహా ఇంచార్జ్ శ్రీ సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ అవినీతి పాలన, హామీల వైఫల్యం, ప్రజల్లోకి తీసుకెళ్తాం, ఎన్నికలు వస్తున్నాయని కొత్త హామీలు, ఇస్తూ కేసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కుటుంబం కోసం పనిచేస్తూ అవినీతికి పాల్పడుతున్న కేసిఆర్‌ను గద్దెదించుతామన్నారు. రైతుల సంక్షేమం పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం ఎజెండాగా ముందుకెళుతున్నామన్నారు. ఈ నెల 20 నుండి ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఇతర రాష్ట్రాల బిజెపి ఎమ్మెల్యేలు పర్యటనలు ఉంటాయి. మేరా మిట్టీ... మేరా దేశ్ నినాదంతో స్మారకచిహ్నం నిర్మిస్తామన్నారు. ఆగస్టు 15ను పురస్కరించుకొని 12 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. ఎంతో మంది కీలక నేతలు బిజెపిలోకి రావడానికి సిద్దంగా ఉన్నారు. బలమైన అభ్యర్థులను బరిలో నిలబెడుతామన్నారు. బిజెపికి బలం పెరుగుతుండడంతో



నేతల మధ్య పోటీ పెరిగిందన్నారు. అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి అందరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. జాతీ య కార్యవర్గ సభ్యులు పొంగులేని సుధాకర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, మూడు పార్లమెంట్ల పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలు, బిజెపి రాష్ట్ర పద్దాధికారులు, వివిధ జిల్లాల అధ్యక్షులు ఇంచార్జిలు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల పరిరక్షణకై సమరశీల పోరాటాలు

**- కలెక్టరేట్ ఎదుట రెండవ రోజు కార్మిక సంఘాల ధర్నా**

**ప్రభాతవార్త- హన్మకొండ:**

కార్మిక చట్టాలను పరిరక్షణఖై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి, సిఐటియు జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, బిఆర్‌టియు జిల్లా నాయకులు నాయిని రవి, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు అప్పారావు అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రెండో రోజు జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మిక వర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు



ఊడిగం చేస్తోందన్నారు. 73 శాతం సంపద ఒక్క శాతం ఉన్న సంపన్నుల వద్ద కేంద్రీకృతమైందన్నారు. దీనివలన నిరుద్యోగం, కనీసవేతనం, గిట్టుబాటు ధర దరిద్ర్యం, వలస లాంటి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కార్పొరేట్లకు అనుకూల విధానాలను కేంద్ర ప్రభుత్వం బరితెగించి తీసుకురావడం వలన వాళ్ల సంపద అనేక రేట్లు పెరిగిందన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు జక్కు రాజుగౌడ్, కార్మిక సంఘాల నాయకులు దర్ముల రామ్మూర్తి, మంచాల తిరుపతి, శంకర్, వేల్పుల సారంగపాణి, సంపత్, రవి, నాయిని రవి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

**క్వింట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో దేశాన్ని కాపాడుకుందాం: చీఫ్‌విప్**

క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో దేశాన్ని కాపాడుకుందామని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధనాలను ప్రతిఘటిద్దామనే నినాదంతో నిర్వహించిన మహాధర్నా రెండవ రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.

# మైనార్టీ రుణాల చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే చల్లా



**- ప్రభాతవార్త- హన్మకొండ:**

అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసిఆర్ అండగా నిలుస్తున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హనుమకొండలోని వారి నివాసంలో గీసుగొండ, సంగెం, మండలాలకు చెందిన మైనార్టీ రుణాలు పొందిన 15 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తామని ప్రతిపక్ష పార్టీల నాయకులు కావాలనే ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలు అలాంటి నమ్మవద్దని గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని ఇప్పటికే మంత్రులు తేల్చేసినట్లు వారు తెలిపారు. గ్రామాల్లో బిజెపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. గతంలో పరపాలించిన పార్టీలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూశాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసిఆర్ ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మైనార్టీ అభివృద్ధి సంక్షేమానికి 220 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల వృత్తుల ప్రాధాన్యతే ఆర్థిక సహాయం

**పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త**

కనుమరుగై పోతున్న కుల వృత్తుల పునరుద్ధరణకే రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెలే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పరకాల, ఆత్మకూరు, నడికూడ, దామెర గీసుగొండ సంగెం మండలాలకు చెందిన 300 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ వర్గాలకు చెందిన కుల వృత్తులను ప్రోత్సహించేందుకు బీసీ బందు అందిస్తున్నామన్నారు. రజకులు, నాయి బ్రాహ్మణులకు, ఉచిత కరెంటు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బీసీ బందు పథకం కొంత మందికే పరిమితం కాదని, అర్హులందరికి ప్రభుత్వ సాయం అందుతుందని స్పష్టం చేశారు. సొంత స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి కింద ఒక్కొక్కరికి రూ. 3లక్షలు ఇస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి మూడు వేల మంది చొప్పున అర్హులను ఎంపిక చేస్తామన్నారు. దశాబ్ధాల నుంచి శతాబ్ధాల వరకు పేరుకుపోయిన పేదరికాన్ని రూపుమాపాలనే ఉద్దేశంతో సీఎం కేసిఆర్ దళిత బందు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. అదే తరుణంలో బీసీలలో కూడా అణగారిన వర్గాల అభ్యున్నతికి 14 కుల వృత్తుల



వారికి బీసీ బందు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్లు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శికి స్వాగతం పలికిన రావుపద్మ

**ప్రభాతవార్త- హన్మకొండ:**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌కి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ స్వాగతం పలికారు. హనుమకొండ హంటర్‌రోడ్డులోని వేద ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న పార్లమెంట్ ప్రవాస యోజన- వరంగల్ క్లస్టర్(ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్) సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి హనుమకొండ జిల్లాకి విచ్చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సహా ఇంచార్జి సునీల్ బన్సల్‌ని శాలువాతో రావు పద్మ సత్కరించారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

**ప్రభాతవార్త- హన్మకొండ:**

18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసు కలిగిన 100 స్త్రీలు, పురుష అభ్యర్థులకు " స్కిల్-ఈకో సిస్టమ్"లోని ప్రభుత్వ పథకాల గూర్చి అవగాహన సదస్సును హనుమకొండలోని హరిత హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మల్లయ్య, ఏపీపీసీ ఆఫీసర్లు నసీర్‌సిద్ధికి, కోటేష్, జెయస్‌యస్ డైరెక్టర్ ఖాజా మసియోద్దీన్, తిరుపతి, సుజిత్, రాజు, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్స్ బ్యాగ్ అందించారు.

## బిజెపిలో చేరనున్న డాక్టర్!

### ముఖ్య నేతల సమక్షంలో 19న చేరిక

**పరకాల- ప్రభాతవార్త:**



పరకాల నియోజకవర్గ ప్రాంతానికి చెందిన ప్రముఖ డాక్టర్ ఈ నెల 19న ముఖ్య నేతల సమక్షంలో బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిసింది. గతంలో పరకాల నియోజకవర్గంలో ఉన్న రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన డాక్టర్ పడగాల కాళీ ప్రసాద్ ప్రస్తుతం హన్మకొండలో ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. అనేక గ్రామాల ప్రజలతో సన్నిహితంగా మెలిగే ఆయన బిజెపికి చెందిన ముఖ్య నేతల సమక్షంలో బిజెపి కండువా కప్పుకోనున్నట్లు తెలిసింది. ఈ నెల 19న పరకాలలోని పశువుల సంత ప్రాంతంలో బిజెపి బహిరంగ సభ నిర్వహించనుందని ఆ పార్టీ వర్గీయుల ద్వారా తెలిసింది. ఈ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ హాజరవుతున్నట్లు సమాచారం. ఈక్రమంలో డాక్టర్ కాళీప్రసాద్ బిజెపి పార్టీలో ఆ ముఖ్య నేతల సమక్షంలో చేరునున్నట్లు సమాచారం. కాగా పరకాల అసెంబ్లీ స్థానానికి ఆయన బిజెపి పార్టీ నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది.

**నెలాఖరు నుంచి జనంలోకి....**

తనకున్న పరిచయాలు, బీసీ ఓటు బ్యాంకు, పరకాల పట్టణంలో బిజెపికున్న ఓటు బ్యాంకు, ఎస్సీల్లో స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత ఉందన్న తదితర విశ్వేషలతో పరకాల నుంచి పోటీ చేయాలని కాళీప్రసాద్‌రావు బావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బిజెపిలోకి చేరిన మొలుగూరి బిక్షపతి సైతం కాళీప్రసాద్‌రావు రాకను ఆహ్వానించడమేతనపూర్తి స్థాయి మద్దతు తెలుపున్నట్లు సమాచారం.

## ఎస్ఐగా ఎంపికైన ఆర్మీ జవాన్‌కు సన్మానం

**పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త**

పరకాల పట్టణానికి చెందిన పిట్ట రాజేష్ ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు.తిరిగి సివిల్ ఎస్సైగా రాజేష్ ఎంపికయ్యారు.దీంతో మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సైగా నియమితులైన రాజేష్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అవినాష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతం చేయాలి

**- రేవూరి ప్రకాష్‌రెడ్డి**

**నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక ఆగడాలు పెరిగిపోతున్నాయని అధికారపక్ష బిఆర్ఎస్ అవినీతి పాలనకు బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం వాసవి కళ్యాణ మండపంలో శక్తికేంద్రాల బాధ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ ఆగడాలు పెరిగిపోయాయని... ప్రజా సమస్యలను పట్టించుకునే వారే లేరని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన నాయకులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారు. నియోజకవర్గంలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించే గొప్ప అవకాశం నాకు దక్కింది. ఇదే అనుకూలమైన సమయం ప్రజా సమస్యలే ఇతివృత్తంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు కదలండి.. మేమున్నా మంటూ ప్రజలకు భరోసా ఇవ్వండి. అవినీతి బిఆర్ఎస్ పాలనకు అంతం పలకాలన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష పాత్ర లేదని విర్రవీగుతున్న అధికారపక్ష నాయకులు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజల వెన్నంటి ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పోరాటం చేయాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల పక్షంగా ప్రజా క్షేత్రంలో వారి తరుపున నిలబడితే వారి మనసు గెలుచుకోవడం కష్టం కన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ ఆగడాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నాయకులు అవినీతిపై పోరాటం చేస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలో పర్యటించిన ప్రజల నుండి తనకు మంచి స్పందన వస్తోందని, ఇప్పటికీ తాను చేసిన అభివృద్ధి పనులే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని ప్రజలు చెబుతున్నట్లు తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో తాను ఎమ్మెల్యే కావాలని ప్రజలందరు కోరుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ ఆడాలకు ముగింపు పలకలంటూ అది తనతోనే సాధ్యమని ప్రజలు అంటున్నారని వివరించారు. ప్రజా సమస్యలను తాను మొదలుపెట్టిన పోరాటానికి జనం నుండి



విశేషమైన స్పందన వస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పార్టీ కార్యాకర్తలు ఉత్సాహంగా ముందుకు కదలాలని కోరారు. ఈ సారి ఎన్నికల్లో తాను గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రజల తరుపున నిలబడే నాయకుడిగా తనను వారు గుర్తించడమే అందుకు కారణమన్నారు. కార్యకర్తలంతా ఏకతాటిపైకి వచ్చి బిజెపిని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా అన్ని అవకాశాలను వాడుకోవాలని శ్రేణులకు రేవూరి ప్రకాష్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, నల్లబెల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల దరఖాస్తు,దస్తావేజు నకలతో చలి కాగుతున్న ప్రభుత్వం

**-మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్**

**నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**



పేద ప్రజల దరఖాస్తు దస్తావేజుల నకలు పత్రాలతో ప్రభుత్వం చలిగాపుతుందని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.గృహలక్ష్మి పథకం పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,గతంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా పలుమార్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అమలు చేస్తామని పేద ప్రజల నుండి వందలాది రూపాయలతో పత్రాలను తయారుచేసి మీ సేవా ద్వారా,టిఆర్ఎస్ నాయకుల ద్వారా దరఖాస్తు తీసుకొని బుట్టలో పడేసారని,మళ్లీ రెండు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మూడు రోజుల గడువుతో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోమని ప్రజలకు చెబుతూ మహిళల పేరుపైనే దస్తావేజు ఉండాలని, కులము, ఆదాయము, ధ్రువీకరణ పత్రాలు కావాలని ఇంటి పన్ను,కరెంట్ బిల్లులు చెల్లించి ఉండాలని ఇలాంటి ఆంక్షలు పెట్టి దరఖాస్తు తీసుకుంటూ,ఇచ్చిన దరఖాస్తుకు ముట్టినట్లుగా ధ్రువీకరించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని,ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికల వేళ ఓట్లు దండుకునే ప్రయత్నం తప్ప ఈ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం అమలు చేస్తుందన్న నమ్మకం ప్రజలలో లేదని అన్నారు.నిన్నటి రోజున మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియలు అని పత్రికల్లో ప్రకటించడం మరో మంత్రి గంగుల కమలాకర్ తెల్ల కాగితం మీద రాసి ఇవ్వండి సరిపోతుంది అనడం అవగాహన లేని మంత్రులుగా కనిపిస్తుంది అన్నారు. కార్యాలయాల్లో విస్మయానికి గురి చేయడంతో పాటు ప్రజల యొక్క ఇబ్బందులపైన బిఆర్ఎస్ నాయకులు,ప్రభుత్వం చులకనగా వ్యవహరిస్తుందని ఖచ్చితమైన నిబంధనలు అధికారులకు అందజేయకపోవడం కేవలం ఈ పథకం ఎన్నికల వ్యూహమేనని అర్థమవుతుందని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి గృహలక్ష్మి పథకం అమలు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని అడ్డుకుంటామని రేపు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి



**నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు.గురువారం స్థానిక నర్సంపేట కేంద్రంలోని ఆర్డీవో కృష్ణవేణికి గృహలక్ష్మి గడువు పెంచాలని మెమోరండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఉంటే 3 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి అందిస్తామని చెప్పి కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఇచ్చి దరఖాస్తులు పెట్టుకోమని ప్రకటించారు.మూడు రోజులలో కులము,ఆదాయము,నివాసము సర్టిఫికెట్లు,భూమి పేపర్లు, ఫోటోలు, ఓటరు కార్డు, బ్యాంకు బుక్ ఇవన్నీ తయారు చేసుకునే సరికే మూడు రోజులు గడిచిపోతుంది.పైగా సరిపోదు.రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చూస్తుంటే ఇచ్చినట్టే ఇచ్చి ఈ పథకాన్ని అటుకెక్కించే ఉద్దేశం ఉన్నట్లు కనిపిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భావిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఈ రోజుకి గృహలక్ష్మి అప్లికేషన్ కూడా ఇవ్వలేదు.అప్లికేషన్లు ప్రభుత్వ ఆఫీసుల్లో మాన్యువల్‌గా స్వీకరిస్తామని చెప్పినా,అక్కడ లబ్ధిదారులకు ఎలాంటి ఎకనాలజిమెంట్ కార్డు ఇవ్వకుండా బాక్సుల్లో వేయడం సరికాదు రేపు అప్లికేషన్ ఏమైందో తెలుసుకుని ప్రజలు ప్రశ్నించే అవకాశం కూడా లేకుండా అవుతుందని అన్నారు.తగు సమయం ఇవ్వకపోతే పేద ప్రజల పక్షాన పోరాటాలు చేయక తప్పదు అని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, పివైఎల్ జిల్లా కార్యదర్శి ధనసరి సురేష్, పార్టీ జిల్లా నాయులు గట్టి కృష్ణ, సామన్న రవి, పని రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం అబద్ధపు మాటలు మాట్లాడుతే ప్రజలు తగిన బుద్ధి చెపుతారు

**నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**



ఓట్ల కోసం అబద్ధపు మాటలు మాట్లాడుతే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ముగ్ధుంపురం ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య గౌడ్, పాత ముగ్ధుంపురం ఉపసర్పంచ్ మేకల సద్దయ్య అన్నారు.పాత ముగ్ధుంపురం గ్రామాన్ని నర్సంపేట మండలం నుండి చెన్నారావుపేట మండలంలోనికి విలీన ప్రక్రియ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు,రెవిన్యూ డివిజన్లు, మండలాలు,గ్రామాల పునర్విభజన చేపట్టిన సమయంలో ఏపిసిసి సభ్యులు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సొంత మండలమైన చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా,మాధవరెడ్డికి కంచుకోటగా ఉన్నందున,ఇట్టి మండలాన్ని విభజించాలనే కుటీల రాజకీయ బుద్ధితో పునర్విభజనను అడ్డుపెట్టుకొని ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆనాడు తనకు అనుకూలమైన గ్రామాల సర్పంచులతో చెన్నారావుపేట మండలాన్ని మూడు ముక్కలుగా చేసి నెక్కొండ,నర్సంపేట మండలాల్లో గ్రామాలకు విలీనం కావడానికి తీర్మానాలు చేయించినాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ ఇస్లావతు గోపి, పాల ముగ్ధుంపురం వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ పల్లకొండ ఐలా మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కర్ణాకర్ గౌడ్, బండారి సత్యం గౌడ్, పోలేపల్లి భిక్షపతి, ఎస్‌కే పాషా, వేములపల్లి కుమారస్వామి, షాపి అగ్బార్, ఓంప్రకాశ్, విజేందర్, మాదాసి సాంబయ్య, మాదాసి రాజు, గాండ్ల మల్లయ్య, కారుపోతుల సాంబయ్య, దొనికల మల్లయ్య, అరకుల ఆనందం, గాండ్ల రాజేందర్, వీరయ్య, మాదాసి సునీల్‌ల్గొన్నారు.

## పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-తానను ఆకస్మిక తనిఖీ చేసిన డీసీపీ**

**నల్లబెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త**



పోలీసులు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఈస్ట్‌జోన్ డీసీపీ పి.రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం స్థానిక పోలీస్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా రికార్డులు తనిఖీ చేయడంతో పాటు నేర సంబంధిత ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తానాకు వివిధ ఇబ్బందులతో వాటి పరిష్కారం కోసం వచ్చే బాధితులకు పోలీసులు అండగా ఉండి వారి సమస్యను క్షున్నంగా విని పరిష్కరించే విధంగా చూడాలని ఆయన ఆదేశించారు. అనంతరం పోలీస్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రజలకు పోలీసులు తమ స్నేహితులు, శ్రేయోభిలాషులే అని అవగాహన కల్పించాలని ఆయన సిబ్బందికి సూచించారు. వీరి వెంట గ్రామీణ సిఐ కిషన్, స్థానిక ఎస్ఐ నగేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ గ్రామ కమిటీ ఎన్నిక

**నల్లబెల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త**



మండలంలోని కొండాపూర్ గ్రామ ముదిరాజ్ మహాసభ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు దామ సాంబయ్య పేర్కొన్నారు. సంఘం అధ్యక్షునిగా చెక్క భిక్షపతి, ఉపాధ్యక్షులుగా అబ్బురబోయిన రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పులిగుజ్జుల వీరస్వామి, సహాయ కార్యదర్శిగా బొల్ల సుభాష్, కోశాధికారిగా గూబ సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు మహిళా కమిటీలో అధ్యక్షురాలిగా లక్క సుజాత, ఉపాధ్యక్షురాలుగా మాచర్ల కోమల, ప్రధాన కార్యదర్శిగా గూబ రాజమ్మ, సహాయ కార్యదర్శిగా లింగాల మాధవి, కోశాధికారిగా అబ్బురబోయిన శ్రీలతలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు యువజన కమిటిని సైతం ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. యువజన కమిటీ అధ్యక్షునిగా ఉడుత శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా గూబ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి, సహాయ కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. తమ హక్కుల సాధన కోసం ప్రతి ముదిరాజ్ ఐక్యతతో పోరాడి సాధించుకోవాలని సాంబయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముదిరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ రజతోత్సవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**



గత రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగ అభివృద్ధి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ యొక్క రజతోత్సవ మహాసభలను వచ్చే అక్టోబర్ మాసంలో మహబూబ్ నగర్ కేంద్రంగా జరుగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస రెడ్డి ఉపాధ్యాయులు,విద్యాభిమానులను కోరారు.గురువారం డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇటుకాలపల్లి ఉన్నత పాఠశాలలో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావం జరిగి 24 సంవత్సరాలు పూర్తాయి 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్ర సభలలో అనేక విద్యారంగ,హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దార్ల రవీందర్, మండల అధ్యక్షులు ఎస్‌కె సర్దార్, ప్రధాన కార్యదర్శి పి.రవి, సీనియర్ కార్యకర్తలు డి.కుమారస్వామి, బి.వెంకటేశ్వర్లు, బి.రఘుపతి, సంతోష్ కుమార్, రాజేందర్, వీరేందర్, రామస్వామి, కె.చందర్, మహేందర్, నర్సింహ, సుధాకర్ పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో వేలానికి వేసంగి ధాన్యం 5,500 టన్నులు..?

● ఒకే వేళ వేలం వేస్తే ఈ ధాన్యం ఎవరైన కొనవచ్చు ● నష్టాలకు అమ్ముకునేందుకు సిద్ధంగా లేని ప్రభుత్వం ● మిల్లర్లు సిఎంఆర్ చేయడంలో ఎఫ్‌సిఐతో ఇబ్బందులు ● ఈ సంవత్సరం యాసంగిలో సిఎంఆర్‌లో ములుగు సెకండ్



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసంగి సీజన్‌లో తడిసిన ధాన్యం వేలం వేసేందుకు రంగం సిద్ధం చేసిన నేపథ్యంలో ములుగు జిల్లాలో మాత్రం 5,500 టన్నుల ధాన్యం ప్రభుత్వం వద్ద ఉన్నట్లు తెలిసింది. ఒకవేళ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ధాన్యంను వేలం వేయాలనుకుంటే రైస్ మిల్లర్లే కాకుండా ఎవరైనా వేలం పాటలో పాల్గొని ధాన్యం దక్కించుకునేందుకు వీలుండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. 2022 వ సంవత్సరం వేసంగి సీజన్ లో ములుగు జిల్లాలో పండించిన ధాన్యంను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు సిఎంఆర్ చేసేందుకు ధాన్యం కేటాయించగా దాదాపుగా ప్రభుత్వానికి బియ్యం ఇవ్వడంలో సఫలీకృతులయ్యారు. అయితే జిల్లాలో ఒక్క రెండు మిల్లుల్లో మాత్రం సిఎంఆర్ ధాన్యం, బియ్యం అమ్ముకొని భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. ఈ మిల్లులపై సివిల్ సప్లై అధికారులు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకునేందుకు మందుకుపోతున్నారు. గత సంవత్సరం యాసంగిలో మాత్రం ములుగు జిల్లాలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగింది. అయితే వరి కోతల సీజన్‌లో అకాల వర్షాల కారణంగా వరిధాన్యం తడిచిపోయింది. దీనితో ఆందోళన చెందిన రైతులు ప్రభుత్వం ఎలాగైనా కొనాలని ఒత్తిడి చేయడంతో ధాన్యం కొనుగోలు చేసింది. యాసంగి సీజన్‌లో అప్పటి ములుగు కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, సివిల్ సప్లై, కో ఆపరేటివ్, ఐటిడిఏ అధికారులను సమన్వయ పరిచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేపట్టి రైస్ మిల్లర్లకు అందజేశారు. ఈ నేపథ్యంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మిల్లర్లు కూడా ధాన్యం వీలైనంత త్వరగా ఆడించి సిఎంఆర్‌ను దాదాపు 70 శాతం వరకు పూర్తిచేసి ప్రభుత్వానికి బియ్యం ఇచ్చారు. సిఎంఆర్ చేయడంలో మలుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తడిసిన ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం ములుగు జిల్లాలో మాత్రం 5,500 టన్నులు ఉన్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు. ఒక వేళ ప్రభుత్వం ఈ ధాన్యం వేలం వేయడానికి నిర్ణయం తీసుకుంటే జిల్లాలో ఎంత మొత్తంలో ఉందనేది లెక్కలు సిద్ధం చేసినట్లు తెలిసింది. అయితే ఈ ధాన్యంను రైస్ మిల్లర్లు కూడా వేలం పాటలో పాల్గొని ధాన్యం దక్కించుకోవచ్చు. ప్రభుత్వం మాత్రం రైతుల వద్ద నుండి ఏ గ్రేడు ధాన్యం క్వింటాలుకు రూ. 2060 లు, సి గ్రేడు ధాన్యం క్వింటాలుకు రూ. 2040 లు రైతులకు చెల్లించి కొనుగోలు చేసింది. ఈ ధాన్యం రేటుకు ఖర్చులు కలుపుకొని మొత్తం రూ. 2300 లు వరకు ఖరారు చేయనున్నట్లుగా అనధికారికంగా ప్రచారం జరుగుతుంది.

# రైతువారి వ్యవసాయ కమతాల సర్వే చేయాలి

**గణాంకశాఖ ఉపసంచాలకులు ఎస్.వెంకటేశ్వర్లు**
**ములుగు జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్**



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
ప్రతి రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా మూడు దశల్లో సర్వే చేయాలని, మొదటి దశలో రైతువారి వ్యవసాయ కమతాల వివరములు సర్వే చేయాలని గణాంకశాఖ ఉపసంచాలకులు సురభి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని మండల వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులు మరియు ప్రణాళిక మరియు గణాంకా అధికారులకు వ్యవసాయ గణన 2021-22 కోసం క్షేత్రస్థాయి సిబ్బందికి జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం గురువారం జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని 336 రెవెన్యూ గ్రామాలలో 11 వ వ్యవసాయ గణనను 2021-22 ని ప్రామాణికం సంవత్సరం తీసుకొని సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా వ్యవసాయ స్థితిగతులు తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి ప్రణాళిక సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సర్వే ఈ నెల 15వ తేదీ లోపు పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్య ప్రణాళిక అధికారి ఎం. ప్రకాశ్ మాట్లాడుతూ 336 రెవెన్యూ గ్రామాలకు 31 మంది గణకులు, 9 మంది సూపర్ వైజర్లు, 9 మంది ఏఓలు కలిసి సర్వే చేస్తారని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులతో పాటు ములుగు డివిజన్ ఉపగణాంక అధికారి యు. లక్ష్మీనారాయణ, ముఖ్య ప్రణాళికాధికారి పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియ



**బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**

**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు ఆందోళన చెందాల్సిన అవరసం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉంటే సొంత ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షల ఆర్థిక సహాయం ఈ పథకంలో అందించి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. మండల కేంద్రంలోని తాళ్లపాడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకంలో ములుగు నియోజకవర్గానికి 3000 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. రెండవ దశలో కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చునని, ఇల్లులేని పేదలకు ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పక్షాలు చేసే అసత్యపు ప్రచారాలు నమ్మవద్దని, మండలంలో పేదలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. గ్రామకంఠంలో ఉన్న పాత ఇల్లు కానీ స్థలాలు కానీ దస్తావేజు పేపర్లు ఉండవు కాబట్టి ఇంటి నెంబర్‌తో ఉన్నా లేకున్నా ఖాళీ స్థలం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చునని రమణారెడ్డి పేరొ ్కన్నారు.

# రాంబాబు కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్**



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
రా ంబాబు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో అప్పని రాంబాబు మొదటి సంవత్సరీకం కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంబాబు కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కుటుంబరావు, ఎంపీటీసీలు జన్నారపు శ్రీనివాస్, నూనావత్ మహేష్ నాయక్, సత్యనారాయణ రావు, బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల ఉపాధ్యక్షులు ఆత్మ డైరెక్టర్ కవ్వంపల్లి బాబు, సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ మహేందర్, కార్తీక్ మరియు సీనియర్‌పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో బాల రక్షక్ భారత్ ర్యాలీ



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలరక్ష భారత్ వారు పూర్ ప్లే వారి ఆర్థిక సహాయంతో బుధవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ప్లే కార్డులు ధరించి ప్రతి ఒక్కరు బడికి రావాలని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ కొనసాగించారు. విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను కలిసి చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్, వీరెందర్ మాట్లాడుతూ బడికిరాని పిల్లలను బడిలో చేర్పించుటకు బాల రక్షక్ భారత్ కృషి చేస్తుందని, చెప్పారు. ఈ కారక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు, బాల రక్షక్ భారత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# తహసీల్దార్‌ను కలిసిన బిజెపి నాయకులు



**వెంకటాపూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
ఇటీవల నూతనంగా ఎంపికైన బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి గౌడ్ మండల తహసీల్దార్‌ను, ఎంపీడీఓను, ఎస్సైలను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సీ ్వట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్ మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, కన్నెబోయిన వీరేందర్, మండల బిజేవైఎం అధ్యక్షులు గంగుల రాజ్ కుమార్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు బెల్లంకొండ వినోద్, కిసాన్ మోర్చ అధ్యక్షులు లెక్కల రవీందర్ రెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షులు గువ్వ సాంబయ్య, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి రంజిత్, పాలంపేట బూత్ అధ్యక్షులు పత్తి నాగేశ్వర్ రావు, ఓబిసి మండల కమిటీ సభ్యులు తంగెళ్లపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్రలకు తగిన న్యాయం చేయాలి

**లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన**

**రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవీందర్**



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
23 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమను కాదని, వీఆర్ఏలను పశు సంవర్ధక శాఖలో కేటాయించడంతో గోపాలమిత్రలకు అన్యాయం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవీందర్ ఆవేదన చెందారు. ములుగు జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ డి. వేణును గోపాల మిత్రలు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుండి తాము డిపార్ట్‌మెంట్ పని చేయబోమని, కేవలం కృత్రిమ గర్భధారణ విధులు మాత్రమే నిర్వహిస్తామని తెలియజేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సభ్యులు ఎలిమినేటి సత్తిరెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, వినోద్, రాంబాబు, వెంకన్న, సదానందం, శ్రీనివాస్, రాంబాబు, బక్కయ్య, హారిక,పాల్గొన్నారు.

# అన్ని దానాలలో అన్న దానం గొప్పది


**ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**
అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదని ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు ఏరియా ఆసుపత్రిలో ములుగు పట్టణానికి చెందిన టంకు సుభాష్ దంపతులకు కవల పిల్లలు పుట్టగా వారి కుమార్తెలు అక్షర-హాన్సికల మొదటి పుట్టిన రోజు సందర్భంగా ఎంతో సహృదయంతో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ములుగు ఆసుపత్రి సూపరిండెంట్ జగదీష్‌తో కలిసి ఎంపీపీ అన్నాదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆమె కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏలు, జేపిఎస్‌లు విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

### 127 మంది విఆర్ఏలు వివిధ శాఖల్లో
### 67 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు
### ఉత్తర్వులు జారీ చేసిన ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖలకు కేటాయించిన గ్రామ రెవెన్యూ సహాయకులు, రెగ్యులరైజ్ చేసిన 67 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్‌లు హాజరైన కలెక్టరేట్ సమావేశ మందిరంలో 127 మంది వీఆర్ఏలకు వివిధ శాఖలల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జీవో నెం. 81 ద్వారా విద్యార్హతల ద్వారా జూనియర్ అసిస్టెంట్‌లు, రికార్డు అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేట్, హెల్పర్‌లు మరియు వార్డు మెరడర్లుగా ప్రభుత్వం నియమించడం చారిత్రాత మ్రకమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ విద్యార్హతలను బట్టి పదోన్నతులు ఇచ్చామని, జిల్లాలో మొత్తం 150 మంది విఆర్ఏలు ఉండగా, 125 మంది విఆర్ఏలను జిల్లాకు కేటాయించినట్లు తెలిపారు. 25 మంది 61 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు ఉన్నారని తెలిపారు. వీరికి కారుణ్య నియామకాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ఆవిర్భావం అనంతరం రూ. 11500 లు ఇవ్వడం జరిగిందని ఇకపై పీఆర్సీ ప్రకారం వేతనాలు పొందుతారని, ఇతర జిల్లాలకు కేటాయించిన వారు వెళ్లి జాయిన్ కావాలని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ వీఆర్ఏలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే దిశలో సేవలందించాలని అన్నారు. ఈ సందర్భంగా 4 సంవత్సరాల సర్వీసు కాలం పూర్తి చేసుకున్న 67 మంది జెపిఎస్‌లను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకన్న, డిఆర్‌డిఓ నాగ పద్మజ, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన డి.ఎం.హెచ్.వో అంబరీష



**మహబూబాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా డి.ఎం.హెచ్.వోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంబరీష గురువారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహబూబాబాద్ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. జిల్లా వైద్యాధికారిగా మంచి పెరు తెచ్చుకోవాలని సూచించారు. పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కిట్‌లను ప్రజలకు చేర్చాలని తెలిపారు. ప్రతి పిహెచ్‌సిలో విదులు నిర్వహించే వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

## మళ్లీ రోడ్డెక్కిన పొనుగోడు పాఠశాల విద్యార్థులు

### ఉపాధ్యాయులు కావాలంటూ గూడూరులో రాస్తారోకో
### హెచ్‌ఎం డిప్యుటేషన్‌పై అభ్యంతరం
### విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మీఓ, ఎస్ఐ, వైస్ఎంపిపి

**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాల విద్యార్థులు మళ్లీ రోడ్డెక్కారు. తమ హెచ్‌ఎంను వేరే పాఠశాలకు పంపించవద్దని, తమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. కాకుంటే ఈ సారి ఈ సీన్ మండల కేంద్రానికి మారింది. దాదాపు రెండు గంటల పాటు విద్యార్థులు జాతీయ రహదారిపై రాస్తోరోకో జరిపి తీవ్ర నిరసనను వ్యక్తం చేసారు. ఒక దశలో విద్యార్థులను కంట్రోల్ చేయడానికి పోలీసులు కూడా అవస్త పడాలి ్స వచ్చింది. విద్యార్థులు ఆందోళన జరుపుతున్న చోటికి ఎమ్మీఓ, ఎస్ఐ, వైస్ఎంపిపిలు చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. వీరందరి హామీ మేరకు విద్యార్థులు తమ ఆందోళన విరమించుకోగా పోలీసులే దగ్గరుండి మరీ విద్యార్థులను పొనుగోడు గ్రామానికి తరలించారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిన చందంగా అధికారులు చేపట్టిన చర్యలు అటు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆగ్రహానికి గురి చేసాయి. పొనుగోడు పాఠశాలలో ఉన్న 520 మంది విద్యార్థులకు ఇద్దరే ప్రభుత్వ ఉపాధ్యాయులు దిక్కయిన క్రమంలో కొత్తగా ఉపాధ్యాయులను కేటాయించాలని గత కొన్ని రోజులుగా చేస్తున్న ప్రయత్నాలు కొంతమేర ఫలించగా అధికారులు తీసుకున్న మరో చర్య వివాదానికి దారి తీసింది. గ్రామస్తుల అభ్యర్థన మేరకు పొనుగోడు పాఠశాలకు కొత్తగా 11 మంది ఉపాధ్యాయులను డిపు ్యటేషన్‌పై పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు మరోవైపు ఆ పాఠశాల హెచ్‌ఎంను పొగుళ్లపల్లికి డిప్యుటేషన్‌పై పంపిస్తూ కూడా ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో మరోమారు పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కే పరిస్థితి తెచ్చింది. గతనెలలో కూడా హెచ్‌ఎంను ఈ పాఠశాల నుండి పంపిస్తున్నారన్న ప్రచారం జరిగిన నేపథ్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఆనెల 18న గ్రామంలో రోడ్డెక్కిన విద్యార్థులు మండల కేంద్రానికి కూడా వచ్చేందుకు చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకొని విద్యార్థులను శాంత పరిచారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల క్రమంలో ఆ పాఠశాలలో పని చేస్తున్న 11 మంది ప్రైవేటు ఉపాధ్యాయులు విధులకు రావడం మానేయడంతో తరగతుల బోధన ఇబ్బందికరంగా మారింది. స్థానిక అధికారులు తాత్కాలికంగా నలుగురు ఉపాధ్యాయులను పాఠశాలకు కేటాయించినప్పటికీ పాఠశాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు జిల్లా విద్యాధికారిని, జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. దీంతో కలెక్టర్ చొరవ మేరకు 11 మంది ఉపాధ్యాయులను ఈ పాఠశాలకు డిపు ్యటేషన్‌పై కెటాయిస్తూ ఈనెల 9న డిఇఓ ఉత్తర్వులు జారీ చేసారు. ఆ వెంటనే దానితో పాటు పాఠశాల హెచ్‌ఎంగా కొనసాగుతున్న పూల్‌సింగ్‌ను కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి పాఠశాలకు డిప్యుటేషన్‌పై వెళ్లాలని ఉత్తర్వులు జారీ చేసారు. డిఇఓ ఉత్తర్వుల మేరకు గురువారం డిప్యూటేషన్ ఇచ్చిన ఉపాధ్యాయులు రిపోర్టు చేయకపోగా ఉన్న హెచ్‌ఎంను పంపిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గురువారం మండల కేంద్రానికి చేరుకొని ఆందోళనకు దిగారు. పాకాల వాగు నుండి ర్యాలీగా బసా ్టండ్ సెంటర్‌కు చేరుకున్న విద్యార్థులు అక్కడ బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో రంగంలోకి దిగిన పోలీసులు వేరే మార్గంలో వాహనాలను మళ్లించారు. ఇది గమనించి విద్యార్థులు పోలీస్‌స్టేషన్ రోడ్డుపై బైఠాయించే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్తులకు, పోలీసులకు మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. అక్కడి నుండి విద్యార్థులు మళ్లీ మహబూబాబాద్ రోడ్డువైపుకు వెళ్లి అక్కడ బైఠాయించారు. నాలుగు వైపుల పరుగులు తీస్తు్న్న విద్యార్థులను కంట్రోల్ చేయడానికి పోలీసులు కూడా సతమతమయ్యారు. ఎట్టకేలకు ఎమ్మీలో శ్రీదేవి, వైస్ఎంపిపి ఆరె వీరన్న, ఎస్ఐ రాణాప్రతాప్‌లు అక్కడికి చేరుకొని విదా ్యర్థులను సముదాయించే ప్రయత్నం చేసారు. వైస్ఎంపిపి వీరన్న కూడా పాఠశాలలో నెలకొన్న పరిస్థితులపై ఎమ్మీఓను నిలదీసారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలను మాత్రమే తాము పాటించాల్సి ఉంటుందని చెప్పిన ఎమ్మీఓ శ్రీదేవి జిల్లా విద్యాధికారి డిపు ్యటేషన్‌పై కేటాయించిన ఉపాధ్యాయులు శుక్రవారం తప్పకుండా పొనుగోడు పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారందరి బుజ్జగింపుల మేరకు శాంతించిన విద్యార్థులు తమ ఆందోళన విరమించుకున్నారు. కాగా పోలీసులు దగ్గరుండి మరీ విద్యార్థులను ఆటోల్లో, ట్రాక్టర్‌లో పొనుగోడుకు తరలించారు. పొనుగోడు పాఠశాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు మళ్లీ రోడ్లెక్కి ఆందోళనకు దిగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.





## వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠాపనకు కుటుంబ సమేతంగా రావాలి

### రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కోరిన ఎమ్మెల్యే గండ్ర దంపతులు



**భూపాలపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్తః** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠాపనకు కుటుంబ సమేతంగా రావాలని రాష్ట్ర ఐటీ,పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌ను.. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జ్యోతి దంపతులు కోరారు. గురువారం హైదరాబాద్‌లో మెట్రో భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రితో చర్చించారు. వచ్చే నెల 8వ తేదీన ఆలయ ప్రతిష్ఠాపనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అలాగే, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువుల పునరుద్ధరణకు నిధులు ఇవ్వాలని కోరారు. వీటితో పాటు వరద ప్రభావానికి పూర్తిగా దెబ్బతిన్న మోరంచపల్లి గ్రామానికి కూడా అండగా నిలవాలని కోరారు. ఇక రైతుల రుణమాఫీ, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడంతో ప్రభుత్వానికి మరింత గుర్తింపు వచ్చిందనే విషయంలో హర్షం వ్యక్తం చేశారు.

## కుష్టువ్యాదిపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



**మహబూబాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త**

జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయంలో 'కుష్టువ్యాదిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం2023'పై గురువారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఎ.అంబరీష తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16నుండి 31వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు అందరూ కూడా ప్రతి ఇంటికి వెళ్లి కుష్టువ్యాది లక్షణాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. కుష్టువ్యాది లక్షణాలైన స్వర్శలేకపోవడం, మొద్దుబారిన ఎర్రని రాగి లేదా కాళ్లు చేతులు తిమ్మిర్లు చెమటరాని మచ్చలు, చేతి లేదా పాదాల వేళ్లు వంకరగా ఉండడం పరీక్షించి ఎవరికైనా ఇలాంటి లక్షణాలు ఉన్నట్లు గుర్తిస్తే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు. కుష్టువ్యాది ఉన్నవారు 6నెలలు లేదా ఒక సంవత్సరం చికిత్స తీసుకోవడం ద్వారా పూర్తిగా నయం అవుతుందన్నారు. సంబందిత మందులన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు అందసు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిందుశ్రీ, పిఓ లెప్రసి, డిప్యూటిడియంహెచ్‌వో డాక్టర్ ఉమాగౌరీ, డిపిఎంఓ రవీందర్‌రావు, కెవి రాజు, మంగమ్మ, మహేందర్‌రెడ్డి, వైద్యులు, సిహెచ్‌వోలు, ఆరోగ్య పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో విద్యార్థుల ఆరోగ్యం పదిలం

**ఐనవోలు,ఆగస్టు10,ప్రభాతవార్త**

పౌష్టికాహారంతో విదా ్యర్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు,పున్నేలు గ్రామ సర్పంచ్ కత్తి దేవేందర్‌గౌడ్ అన్నారు.గురువారం మండలంలోని పున్నేలు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పరమేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్పంచ్ కత్తి దేవేందర్ రాగిజావను అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉండి చదువు పట్ల శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు.

అనంతరం హెచ్‌ఎం పరమేశ్వర్ మాట్లాడుతూ వారంలో మంగళ, గురు, శనివారాల్లో విద్యార్థులకు రాగిజావ అందించనున్నట్లు తెలిపారు. ఒక్కో విద్యార్థికి 10 గ్రాముల రాగి పిండి, 10 గ్రాముల బెల్లం పొడరు,250 మిల్లీ లీటర్ల వేడినీటిలో కలిపి మిశ్రమాన్ని జావగా తయారు చేసి అందిస్తున్నామన్నారు.దీంతో పౌష్టికాహారం లోపం తగ్గి ఆరోగ్యంగా ఉండి మంచి విద్యను పొందుతారన్నారు.కార్యక్రమంలో దాతపిన్నింటి వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు ఇందిరా, నరేందర్, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించాలి

## జిల్లాస్థాయి అధికారులతో సమావేశం.. వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలు జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ పీ.ప్రావీణ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ స్థానిక ఏడీఓసీ నిర్మాణ స్థలంలో జరుగనున్న వేడుకలను సంబంధించి పరేడ్, బందోబస్తు, బారికేడిర్, గౌరవ వందనం తదితర ఏర్పాట్లు పోలీస్‌శాఖ వారు చేయాలన్నారు. గ్రౌండ్ క్లీనింగ్, వేదిక అలంకరణ, తాగు నీటి సౌకర్యం, పారిశుద్ధ్య పనులను జీడబ్ల్యూఎంసీ అదికారులను అలాగే ఇన్విటేషన్ కార్డ్స్, అవార్డున్స లిఫ్ట్ ప్రిపేర్ చేసే బాధ్యతలను అదనపు కలెక్టర్ రెవిన్యూకి అప్పగించారు. ప్రోటోకాల్, ఇన్నివటేషన్ కార్డ్సు అందరికీ అందేలా చూడడం, వేదికపైన సిటింగ్, అలాగే స్వాతంత్ర సమర యోధులకు ప్రెస్ అవార్డు గ్రహీతలకు మొదలగు వారికి సీటింగ్, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం తితర పనులను వరంగల్ ఆర్డీవోను పోలీస్ వారితో సమన్వయం చేసుకుంటూ బారికేడింగ్‌ను సరిగ్గా ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను దేశభక్తి గీతాల మీద సాంస్కృతిక ప్రదర్శనలు ఉండాలని డీఈవో, డీపీఆర్వోలను కలెక్టర్ ఆదేశించారు. వేడుకలకు వచ్చే ముఖ్య అథిధులకు జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని తయారు చేయాలని, వేదిక వద్ద పబ్లిక్ అడ్రెస్ సిస్టం పెట్టాలని డీపీఆర్వోను వేడుకలకు వచ్చే వీవీఐపీ, వీఐపీ, ఆఫీసర్, ప్రెస్ వాళ్లకు రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని సివిల్ సప్లై అధికారులను ముందస్తు జాగ్రత్తలలో భాగంగా 108, 102 అంబులెన్స్, ఫస్టేడ్ కిట్ మెడికల్ టీంలను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోకి కలెక్టర్ తెలిపారు. 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా జిల్లాకి ఉన్న 3లక్షల మొక్కలను నాటేందుకు గ్రామాలలో మండలాల్లో స్థలాన్ని ఎంపిక చేసి మొక్కలు నాటేందుకు ముందుగానే గుంతలు తీసి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్స, డీసీపీ పీ.రవీందర్, ఆర్డీవోలు, డీఆర్‌డీఏ పీడీ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఐనవోలు తహశీల్దార్‌గా విక్రమ్‌కుమార్

ఐనవోలు,ఆగస్టు10,ప్రభాతవార్త



ఐనవోలు మండల నూతన తహశీల్దార్‌గా విక్రమ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడికి ఇటీవల వచ్చిన తహశీల్దార్ సుభాషిణి బదిలీపై శాయంపేట మండలంకు వెళ్లారు. వరంగల్ జిల్లా మైనార్టీ ఆఫీసర్‌గా పని చేసిన విక్రమ్‌కుమార్ వరంగల్ జిల్లా నుండి హన్మకొండ జిల్లాకు అలాట్‌మెంట్ కాగా ఐనవోలుకు తహల్దార్‌గా వచ్చారు. ఈ సందర్బంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌కు డీటీ రమేష్, రెవెన్యూ సిబ బ్బంది స్వాగత ం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆప్తుడు సీఎం కేసీఆర్

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, ఆగస్టు 10, ప్రభాతవార్త

బడుగుల బలహీన వర్గాల ఆప్తుడు సీఎం కేసీఆర్‌యేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ మండలాల మైనార్టీ వర్గాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైన ఋణాలచెక్కులను ఎమ్మెల్యే తమ నివాసంలో అందజేశారు. అనంతరం పరకాల, గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన 300 మంది కృవృత్తుల లబ్ధిదారులకు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నాక రాష్ట్రంలోని అన్ని కుల వర్గాలకోసం పార్టీలకు అతీతంగా వారి కుటుంబాల జీవనోపాధికోసం వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసి వారికి అందివ్వడం సాహోసోపేత నిర్ణయమని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన అభివర్ణించారు. కనుమరుగవుతున్న కులవృత్తులకు ప్రోత్సాహం అందిచాలనే సహృదయంతోనే వారి వృత్తి పనుల చేయూతకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుంతుందని ఇది నిరంతరప్రక్రియ అని ఈ ఆర్థిక సహాయం నిరంతరం కొనసాతూనే ఉంటుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి కుంటుంబానికి గృహలక్ష్మీ పథకం వర్తింస్తుందని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్యపు మాటలను ప్రజలు నమ్మవద్దని గృహ లక్ష్మీ పథకం అనేది ఎప్పుడూ ఉంటూనే ఉంటుందని తప్పుడు ప్రచారాలు చేస్తున్న అతి తెలివి నాయకులకు గ్రామాల్లోని ప్రజలు వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేపస్తూ వారి అభివృద్ధి సంక్షేమానికి రూ. 220 కోట్లు కేటాయించారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపి పార్టీ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఏయే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారో వారిని ప్రశ్నించి నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సంగెం మండల ఎంపీపీ కంద కట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, గీసుగొండ మండల జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, సంగెం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందకట్ల నరహరి, సంగెం మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి వివిధ మండలాల నాయకులు వీరగోని రాజ్‌కుమార్, బండి సారంగపాణి, రడం భరత్ కుమార్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్‌లు, మండల నాయకులు, మహిళా నాయకురాల్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యుఎస్‌పిసి ర్యాలి,దర్నాను విజయవంతం చేద్దాం : రావుల రమేష్



నడికూడ,ప్రభాతవార్త:

ఉపాద్యాయ సంఘాల పోరాట కమిటి ఆద్వర్యంలో సమస్యల సాదనకై ఈ నెల 12 న జిల్లా కేంద్రాల్లో జరిగే ర్యాలీ,దర్నాను విజయవంతం చేయాలని యుఎస్‌పిసి భాద్యుడు రావుల రమేష్ ఉపాద్యాయులకు పిలుపునిచ్చారు.

మండలంలోని రాయపర్తి ఉన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పీఆర్సి కమిటిని వేస్తూ మధ్యంతన భృతి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీజవో భాదితులకు న్యాయం చేయాలని, ట్రెజరీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల భాద్యులు చిలువేరు అశోక్, చంద్రమౌళి, అన్నారెడ్డి, రవిందర్, సాంబయ్య, శ్రావణ్, రమ, కళ్యాణి పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థినీలకు వరంగల్ షీ టిమ్ అవగాహనా సదస్సు



షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్

వరంగల్ క్రైం ఆగష్టు 10 ప్రభాతవార్త:

నేరాలు, అఘాయిత్యాలు అదుపులో ఉండడానికి విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కంచి విద్యాసాగర్ అన్నారు. ప్రభుత్వ హైస్కూల్‌లో దాదాపు 250 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కి పిర్యాదు చేయాలి. అపరిచిత వ్యక్తుల నెండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీటీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, మాషీ టీమ్ మొబైల్ నంబర్స్ సి.పి.వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్.ఐ.వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.వో.ఎం,రత్నాకర్ రాజు, జీ.వి.అనిత, ఎం.రాజేష్ కుమార్, పి.మధుకర్, నవనీత్ యాదవ్ షీ టీమ్ నుండి ఎస్ ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ బిచ్య నాయక్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చేతిలో జెండా గుండెలో దేశ భక్తి ఉండాలి

## ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగుర వేసుకోవాలి

## ప్రతి గుండె నిండా దేశ భక్తి నింపుకోవాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్, ప్రభాతవార్త:

భారతదేశం లోని ప్రతి ఇంటిపైన ప్రతిఒక్కరూ 15 ఆగుష్టు సందర్భంగా జాతీయ పథాకం ఎగుర వేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పిలుపునిచ్చారు. గురువారం ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ప్రియతమ దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోధీ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ స్టేషన్ రోడ్ లోని తపాలా కేంద్రం ప్రాంతంలో బిజెపి శ్రేణులతో కలిసి జాతీయ జెండాలతో ప్రదర్శనతో పాటు వీధి వ్యాపారులకు వితరణ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెల్లదోరల అరాచకాల దౌర్జన్యాల నుండి ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. ప్రస్తుతం బానిసత్వంలోకి నెట్టేయకూడదనే ఉద్దేశంతో ప్రజల్లో బాతీయ భావాలు మరింతగా పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో పంద్రాగస్టు రోజు ప్రతి



ఒక్కరూ వారి ఇళ్లపై జాతీయ జెండాలు ఎగురవేసి స్వతంత్ర అమరవీరులను స్మరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బైరియురళీ కృష్ణ, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, ఓం ప్రకాష్ కొలారియా, కండకట్ల మల్లికార్జున్, మామిడాల చంద్రమౌళి, వంగ సంపత్, గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# రేషన్ డీలర్ల సంక్షేమానికి సీఎం కేసీఆర్‌కృషి

*ప్రభాతవార్త, ఆగష్టు 10, జనగామ ప్రతినిధి:*



రేషన్ డీలర్స్ సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తారని రాష్ట్రపంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. గురువారం పాలకుర్తిలో జరిగిన రేషన్ డీలర్స్ అత్మీయా సమ్మేళన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని రేషన్ డీలర్స్‌తోపాటు ప్రభుత్వం అన్నిరంగాలను అధుకుంటుందని అన్నారు. రేషన్ డీలర్ల సమయ్యను తెలుసుకుని టన్నుకు 200ల నుంచి 900ల వరకు ఉన్న కమీషన్ ప్రభుత్వం ఇప్పుడు 1400కు పెంచిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో అభివృద్ధి జరుగుతుంవదని అన్నారు. రాష్ట్రంలో 90లక్షల5వేల రేషన్ కార్డుల్లో దాదాపుగా 35లక్షల 56వేల కార్డుల్లోని 91 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కోరికి ఆరుకిలోల బియ్యం అందిసునతందని తెలిపారు. కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు, రేషన్‌డీలర్స్ సంఘాం నాయకులు ఉన్నారు.

## డీసీసీ అధ్యక్షునిగా కొమ్మూరి నియామకంపై సంబరాలు

*ప్రభాతవార్త, ఆగష్టు 10, బచ్చన్నపేట;*



కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులుగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని నియమించటంపట్ల గురువారం మండల నాయకులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు మండల కేంద్రంలో కొమ్మూరి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పటాకులు కాల్చి మిఠాయిలు తీనిపించుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగోని బాలకీషన్ మాట్లాడుతూ..కొమ్మూరి నాయకత్వంలో జనగామలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలు ఆనందంతో ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, ఎంపీటీసీ ఎండీ మసుద్, సురేందర్‌రెడ్డి, అమృత, యూసఫ్, గౌస్, మోహాన్‌రెడ్డి, రమేష్, మహేందర్, సైదులు, కర్నకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గృహలక్ష్మీ దరఖాస్తు తేది పోడగించాలి

*ప్రభాతవార్త, ఆగష్టు 10, బచ్చన్నపేట;*



ప్రభుత్వం చెపడుతున్న గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల గడువును పోడగించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు గురువారం ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈపందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాలకీషన్, ఎండి మసూద్, అల్వాల ఎల్లయ్య మాట్లాడుతూ దరఖాస్తులకు నిర్ణితగడువును విధించడం ద్వారా చాలా మంది లబ్దిదారుల ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి గడువును పోడించాలని కోరారు. గాలి కృష్ణ, సురెందర్‌రెడ్డి, అమృత, నజీర్, సందేల రాములు, మినాలాపురం సిద్దులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన

*ప్రభాతవార్త, ఆగష్టు 10, జనగామ;*



పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామానికి చెందిన సొమనర్సయ్య, సోమయ్యలు ఇటీవలే మరణీంచడంతో గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతిమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు పరామర్శించారు. ఈమేరకకు బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో పాలకుర్తి మండల నాయకులు, తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన సర్పంచులు

*ప్రభాతవార్త, ఆగష్టు 10, స్టేషన్‌ఘనపూర్;*




స్టేషన్‌ఘనపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి హరికృష్ణను జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, ఉపాధ్యక్షులు అనుమాల మల్లేషం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పోన్న రాజేష్, ఇమ్రాన్ ఉన్నారు.

## బీఆర్ఎస్ గల్లీ పార్టీ

### టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య

*ప్రభాతవార్త, ఆగష్టు 10, సేషన్‌ఘనపూర్;*



కాంగ్రెస్ జాతీయ పార్టీ అని బీఆర్ఎస్ ఒక గల్లీ పార్టీ అంటూ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య అన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా గురువారం పార్టీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈసంబరాల్లో సాంబయ్య పాల్గొని మాట్లాడారు..ప్రజల సమయ్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయే టీపీసీసీ అధ్యక్షులు రెవంత్‌రెడ్డిని కేటీఆర్ బఫూన్ అనడం సిగ్గుచేటని అన్నారు. 2018,19 సంవత్సరంలో అమలుకు నోచూకొని వాగ్దనాలను ఇచ్చి 1200 మంది అమరుల అశయాలను తుంగలో తోక్కి నియంతనాలర చేస్తున్న కేసీఆర్, కేటీఆర్‌లు బఫున్‌లని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కాళ్ళపై పడింది ఎవరని ప్రశ్నించారు. జీపీ కార్మికులు 33రోజులుగా సమ్మేచేస్తుంటే ప్రభుత్వం నిమ్మకునిరేత్తినట్లు ఉండటం ఎంతవరకు కరెక్టని వాపోయారు. బీఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయాని ప్రభుత్వతీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదీపాల నరేందర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కత్తుల కట్టయ్య, పి సంపత్, నాగబండి సంతోష్, నీలా రాకేష్, శ్రీనివాస్, సోమయ్య, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### వాహాన తనిఖీల్లో ఏసీపీ దేవెందర్

*ప్రభాతవార్త, ఆగష్టు 10, జనగామ;*



ప్రతి ఒక్కరు వాహాన నిబంధనలు పాటించాలని జనగామ ఏసీపీ దేవెందర్ తెలిపారు. గురువారం జనగామ ఏసీపీ దేవెందర్ రెడ్డితో పాటుజనగామ సీపీ శ్రీనివాస్‌తో జనగామ సిద్దిపేట రోడ్డులోని పలు ప్రాంతాల్లో అకస్మీక వాహాన తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు నిబందనలు పాటించని వాహానాలకు జరిమానలు వేసీ వాహానదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతివాహానదారుడు ఇన్సూరేన్స్‌తోపాటు పోల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈతనిఖీల్లో జనగామ ఎస్సైలు అరుణ్, సృజన్, శ్వేతతో పాటు కానిస్టేబుల్స్ ఉన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మాణామూర్తి.

*ప్రభాతవార్త, ఆగష్టు 10, జనగామ ప్రతినిధి:*

పాత పెన్షన్ సాధనకు తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో దశాబ్దకాలంగా పట్టిపిడిస్తూన్న సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు అందోళన అంతిమదశకు చెరిందని అభి నహి తో కభి నహి అనే నినాధంతో టీఎస్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదిన చేపడుతూన్న ఛలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని జనగామ జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణామూర్తి పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ఎంపిడివో కార్యాలయాలతో పాటు పాఠశాలలు వంటి అన్ని కార్యాలయాల్లో ప్రచార కార్యక్రమలను నిర్వహించారు. 12 వతేదిన హైదరాబద్ నాంపల్లి ఎక్స్‌బిషన్ గ్రౌండ్‌లో జరుగు సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రసమన్వయకర్త లెక్కల విలేషం, ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న, తదితరులు ఉన్నారు.

## వీఆర్‌ఏలకు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు నియమాక పత్రాలు అందజేత

*ప్రభాతవార్త, ఆగష్టు 10, లింగాలఘణాపూర్;*



వీఆర్‌ఏలకు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు గురువారం జనగామలో నిర్వహించిన సమావేశంలో నియమాక పత్రాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మేల్యేలు రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను నిలబేట్టుకునే పార్టే బీఆర్ఎస్ పార్టని అన్నారు. అలాగే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు సాగుతుందని అన్నారు. నియమాక పత్రాలు పోందిన తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఉపయోగపడాలని సూచించారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జేడ్పిచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్, వివిధశాఖల అధికారులు, జేపీస్ మరియు విఆర్‌ఏలు ఉన్నారు.

## పత్తిలో కాండానికి బొట్టుపద్దతిపై రైతులకు అవగాహన

*పర్వతగిరి, ఆగష్టు 10, ప్రభాతవార్త*

పత్తిలో కాండానికి బొట్టు పద్దతిపై రైతులకు అనంతరం గ్రామంలో ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ పర్వతగిరి పీయూ మేనేజర్ శ్రీధర్ తోటి పత్తి పంటలో కాండానికి బొట్టు పెట్టే పద్దతిపై అవగాహన కల్పించారు. వారి క్షేత్ర ప్రదర్శనలో తయామితక్జామ్(అక్టరా) పురుగు మందుతో 1:8 నిష్పత్తిలో డీమోన్ నిష్పత్తిలో డిమాన్‌స్ట్రేషన్ చేసి రైతులకు చూపెట్టడం జరిగింది. బొట్టు పద్దతి వల్ల పత్తి పంటలో రసంపీల్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని, మిత్ర పురుగుల సంరక్షణ, తక్కువ పురుగు ముందు వినియోగం, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని రైతులకు వివరించారు. అసోసియేట్ మేనేజర్ హీమ వర్షిణి, కార్యకర్తలు బెల్లం వేణు, మూడు వెంకన్న, గ్రామ రైతులు మేకిరి రాజు, పాల్గొన్నారు.

# సీవీకే రావు చిరస్మరణీయుడు

## -ప్రథమ వర్ధంతి సభలో ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు మాజీ ఎంపీ కుండవల్లి అరుణ్‌కుమార్



చర్ల, ప్రభాతవార్త ::

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి సీవీకే రావు చిరస్మరణీయుడని ఆయన ఈ ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని అటు నాటక రంగంలో, ఇటు రాజకీయ రంగంలో ప్రజలకు ఎంతో సేవ చేయడం అభినందనీయమని మాజీ ఎంపీ ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు కుండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం, చర్లలోని శైలజ విహార్‌లో సివీకేరావు ప్రథమ వర్ధంతి సభ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం జరిగిన వర్ధంతి సభలో మాట్లాడుతూ .. 1977లో తొలిసారిగా మా మిత్రుడు సమీపంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఉండడంతో ఆయనకు అనారోగ్యం చేసుకోవడంతో ఈ ప్రాంతానికి రావడం జరిగిందని మరలా ఇది రెండవ సారి అని అన్నారు. తొలిసారి వచ్చిన క్రమంలో ఎటువంటి రోడ్డు మార్గం ఈ ప్రాంతానికి లేదన్నారు. రాజమండ్రి నుండి గోదావరి లాంఛీ ద్వారా దుమ్ముగూడెం చేరుకుని అక్కడి నుండి సైకిల్‌పై ఇక్కడికి రావడం జరిగిందన్నారు. అప్పటికి .. ఇప్పటికి ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇందుకు ఆనాటి రాజకీయ నాయకుల్లో ఒకరైన సీవీకే రావు కృషి ఎంతో ఉందన్నారు. నాటి ముఖ్యమంత్రి జలగం వెంకళరావుతో తనకున్న సాన్నిహిత్యంతో తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణానికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన కుమారుడు సీవీకే సతీష్ (హై కోర్టు అడ్వకేట్) తనకు మంచి మిత్రుడని, ఆయన పిలుపుమేరకే ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చాలా మంది ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడినట్లు తెలిసిందన్నారు. ఆనాటి నాయకులకు, ఈ నాటి నాయకులకు కాంగ్రెస్ పార్టీ తల్లిలాంటిదని, అటువంటి పార్టీని కంటికి రెప్పలాగా కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ కాంగ్రెస్‌నే అని అన్నారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. సీవీకే రావు తండ్రి వెంకటాద్రి స్వాతంత్ర్య యోధులుగా సువరిచితులని, ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకున్న సీవీకే రావు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అటు కళారంగానికి విశేష సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. తండ్రి వారసత్వాన్ని సీవీకేరావు తనయులు, సీవీ రమణ, సీ.హెచ్.సతీష్‌లు మంచి సేవాభావంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య, డా.తెల్లం వెంకట్రావు, సీవీకే మనువరాలు తెలుగు మహిళ జాతీయ అధ్యక్షురాలు జోష్న, చింతూరు వెంకటరావు, రైతు నరసింహారావులు సీవీకే రావు సేవలను కొనియాడారు. అనంతరం అతిధులకు సీవీకే రావు కుటుంబసభ్యులకు మెమెంటోలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శెట్టి సాంబశివరావు, నీలి నందు, తడికల లాలయ్య, డా.అంబిన శ్రీనివాసరాజు, నల్లపు దుర్గప్రసాద్, కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీను, సరెళ్ళ నరేష్, బొలిశెట్టి రంగారావు, రమేష్‌గౌడ్, చిడెం మోహన్‌రావు, చిడెం శివ, సంకా వెంకట్, జవ్వాది రవి, బోరుగడ్డ బసవయ్య, బండారు రామకృష్ణ, భద్రం, చీమలమర్రి మురళీ, దేవభక్తుని రామకృష్ణ, పండు, చీమలమర్రి శ్రీను, మేడిచర్ల కుమార్, అలవాల బాబు, బండారు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితులకు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలి

## -గృహ లక్ష్మీ పథకాన్ని అర్హులందరికీ ఏకకాలంలో అమలు చేయాలి

## -పంచాయతీ కార్యాయాలలో దరఖాస్తులను స్వీకరించాలి

## -సీపిఎం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, మండల కేంద్రంలో మహా ధర్నా



చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలో గోదావరి వరద బాధితులకు ముంపు లేని మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలను కేటాయించి గృహ లక్ష్మీ పథకం కింద అందరికీ ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. మండలంలో ఇంటి స్థలం లేని పేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించాలని, వారందరికీ గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. గృహ లోక్ష్మ దరఖాస్తుల తేదీలను ఆగస్టు 30 వరకు పొడిగించాలని, దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీకరించే విధంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆదాయం , కులం సర్టిఫికెట్లను త్వరితగతిన జారీ చేయాలని, గృహలక్ష్మి దరఖాస్తులు కులం, ఆధాయం సర్టిఫికెట్లను అందజేయం కోసం గడువును పొడిగించాలని సిపిఎం డిమాండ్ చేసింది. రేషన్ కార్డు లేని వారికి సైతం గృహలక్ష్మికి అవకాశం కల్పించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సమస్యల పరిష్కారం కోసం వందలాదిమంది పేదలు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బివిస్ రామయ్య భవన్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ అధ్యక్షతన మండల కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, నియోజకవర్గం కారం పుల్లయయ మాట్లాడుతూ.. వరద ముంపు బాధితులు అందరికీ ఐదు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా సందర్భంగా పేదల వద్దకు వచ్చి దరఖాస్తులు తహసిల్దార్ స్వీకరించారు. గోదావరి వరద ముంపు బాధితులకు మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తున్నామని, అందుకోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని, వరద ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని ధర్నా వద్దకు వచ్చిన తహసిల్దార్ హామీ ఇచ్చారు. అన్ని గ్రామపంచాయతీల్లో గృహలక్ష్మీ దరఖాస్తులు తీసుకునే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, ఆదాయం, కులం సర్టిఫికెట్లను తర్వాత అందించేందుకు వెసులుబాటు కల్పిస్తామని, అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించే విధంగా జిల్లా కలెక్టర్‌కి నివేదిస్తామని, పేదలందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా వద్దకు వచ్చిన తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, బి.రమేష్, పార్టీ మండల నాయకులు మచ్చ రామారావు, పొడుపు గంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, పామారు బాలాజీ, తాళ్లూరి కృష్ణ, కొమరం కాంతారావు, సత్రం పల్లి సాంబశివరావు, శ్యామల వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సర్పంచ్ సమ్మక్క, వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు సోంది నారాయణ, కనితి నాగేశ్వరరావు, కూసుమంచి వెంకటేశ్వర్లు, కారం నాగేశ్వరరావు, కాక సీత, మడకం సీతయ్య, పెద్దారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మళ్ళీ మోసం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్‌గౌడ్

నడికూడ,ప్రభాతవార్త:

అమలు సాధ్యం కాని మోసపూరిత వాగ్దానాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మళ్ళీ మోసం చేయాలని చూస్తుందని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కేసీఆర్ కుట్రలతో కూడిన వాగ్దానాలకు ప్రజలు ఎక్కడ మోసపోతారో అని భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలను మోసం చేసినట్టే కదా అని ప్రశ్నించారు. ఈ విషయమై సుప్రీంకోర్టు, హైకోర్టు సుమోటాగా కేసులు స్వీకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థికాభివృద్ధి, యువత భవిష్యత్తు నిర్వీర్యమైపోతుందని, ప్రజల భవిష్యత్తు దృష్ట్యా న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నాగర్ కర్నూల్‌లో గృహ నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని నమ్మబలికారని, ఆ తరువాత మొన్న రూ.3లక్షలు ఇస్తామని చెప్పి దగా చేశారని ఆరోపించారు. మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోమని చెప్పి ఆ తర్వాత అది నిరంతర ప్రక్రియ అంటూ మంత్రి ప్రశాంత్‌రెడ్డి కొత్త పాట అందుకున్నారని అన్నారు. ఆగష్టు 19, 2014లో సమగ్ర కుటుంబ సర్వే అంటూ హడావిడి చేసి జనాలను వ్రిరి పప్పలను చేశారని మండిపడ్డారు. బీసీలకు లక్ష రూపాయల రుణం, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, గిరిజనబంధు హామీలన్నీ గాలికి కొట్టుకుపోయాయన్నారు. ఇకనైనా ప్రజలు కళ్ళు తెరిచి వాస్తవాలను గ్రహించి మళ్ళీ మోసపోవద్దని ప్రజలను అభ్యర్థించారు. ఈ విషయమై న్యాయ నిపుణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు, మేధావులు స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ కాంగ్రెస్‌లో చేరిక

## -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పొంగులేటి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. భద్రాచలంలో జరిగిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జడ్పీటీసీ సీతమ్మకు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో ఖమ్మంలో జరిగిన రాహుల్‌గాంధీ సభలో తెల్లం సీతమ్మ తమ్ముడైన డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి పాఠకులకు తెలిసిందే. కానీ దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ మాత్రం అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోలేదు. కాగా .. పొంగులేటి భద్రాచలం పర్యటన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, భద్రాచలం డివిజన్ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరింది. ఈ కార్యక్రమంలో బుడగం శ్రీనివాస్, చింతిర్యాల రవికుమార్, పూజారి సూర్యచంద్రరావు, రాయపూడి యేసురత్నం, బత్తుల శోభన్‌బాబు, దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు**

అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో ఎంపీటీసీలు మద్ది వనజ, సోడి తిరుపతిరావు, మడకం రామారాజు, పూనం ధర్మరాజు, రైతు సహకార సమితి అధ్యక్షులు బత్తుల శోభన్‌బాబు, సర్పంచ్‌లు వర్సా శివరామకృష్ణ, మడకం చంద్రశేఖర్, సోంది నాగమణి, ఉపసర్పంచ్ బూరం మాణిక్యరావు, తెల్లం రామకృష్ణ, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పూజారి సూర్యచంద్రరావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ తోట రమేష్, ఏఎంసీ డైరెక్టర్ కుర్సం లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు సోడి రాముడు, సోంది చలపతి, ఉయిక చంద్రయ్య, మత్స్యశాఖ వైస్ చైర్మన్ యంబడి అరుణ్ పాయం వెంకటేష్; శ్యాల సూర్యనారాయణ, నాగుల రామకృష్ణ, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము రంజిత్, కొండపల్లి పద్మ, పూనెం రాంప్రసాద్, మద్ది రాము, యంపల సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

*కోల్‌బెల్ట్, ఆగస్టు10, ప్రభాతవార్త*

సింగరేణి ఆద్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకలను అంబరాన్ని అంటే విధంగా జరిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి సన్మాన కార్యక్రమంను వారి కుటుంబ సభ్యులతో కలపి నిర్వహించాలని, ఇందుకోసం




అవసరైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సాంస్కతిక పోటీలకు వచ్చే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏరియా స్థాయి ఉన్నతాధికారులు జోతి, వెంకటరామిరెడ్డి, రవికుమార్, డాక్టర్ సురేష్, కృష్ణయ్య, అజ్మీర తుకారాం, సీజే సురేఖ, శివకేశవరావు, ఎండి షరీఫ్, జి రాజు, క్రాంతికుమార్, శ్యాంప్రసాద్ పలు విభాగాలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

## అనాథలెవరైనా ఉంటే సమాచారం ఇవ్వండి.!

**- 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్**

*భూపాలపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాంనగర్, సుభాష్‌కాలనీలో అనాథ పిల్లలు ఎవరైనా ఉంటే సమాచారం అందించాలని ఆ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ కోరారు. 23 సంవత్సరాలలోపు తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు ప్రభుత్వం పెన్షన్‌తో పాటు, విద్యా, ఉద్యోగావకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటింటా సర్వే చేపట్టగా కౌన్సిలర్ పాల్గొని సంబంధిత అధికారులకు వివరాలను తెలియజేశారు. వార్డులో ఇంకా సర్వే కొనసాగుతుందని ఎవరైనా ఉంటే తనకు తెలియజేయాలని కౌన్సిలర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ సదానందం, మెప్మా ఆర్పీ తోట మమత తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైలకు అభినందన వెల్లువలు

**- మర్యాద పూర్వకంగా కలిసిన ఆటో యూనియన్ నాయకులు**

*భూపాలపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల విధుల్లో చేరిన సబ్ ఇన్‌స్పెక్టర్లకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం భూపాలపల్లి ఠాణా మొదటి ఎస్సై శ్రావణ్‌కుమార్, రెండవ ఎస్సై సంధ్యారాణిలను జిల్లా ఆటో యూనియన్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలవేణి అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఇరువురి ఎస్సైలను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే, వీరితో పాటు జిల్లాలోని స్కూల్ అండ్ కాలేజీల డ్రైవర్ అసోసియేషన్ యూనియన్ తరుపున కూడా ఎస్సైలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నోముల సంపత్, బొడ్డుపల్లి రవి, సామల రవిందర్, సల్పాల రాజ్‌కుమార్, చొప్పరి రమేష్, ఆంజయ్యతో పాటు స్కూల్ అండ్ కాలేజీల డ్రైవర్ అసోసియేషన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బన్నీ, కార్యదర్శి నర్సింగ్, ముఖ్య సభ్యులు శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

**- భూపాలపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంనర్సింహారెడ్డి**

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయని భూపాలపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంనర్సింహారెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి గ్రామంలో గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ఆయనముఖ్య అథితిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతీ ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే.. దొంగతనాలను చేధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య, గ్రామ సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## నందిగామలో టీపీసీసీ సభ్యుడి పల్లెనిద్ర.!

**- తెల్లవారుజామున ప్రజలతో మాటామంతీ**

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మండలంలోని నందిగామ నాయకపోడు వాడలో టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ గండ్ర సత్యనారాయణరావు పల్లెనిద్ర చేపట్టారు. టీపీసీసీ పిలుపులో భాగంగా ఆయన నందిగామలో ఆదివాసి, గిరిజన సంరక్షణ హస్తం పేరిట కార్యక్రమం చేపట్టారు. తెల్లవారుజామున ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రతీ ఒక్కరిని పలకరిస్తూ.. ముందుకు సాగారు. గ్రామస్థులకు నెలకొన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌తోనే ఆదివాసీ, గిరజనుల సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలసిన గండ్ర దంపతులు

*భూపాలపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లోని మెట్రో భవన్‌లో గురువారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ అద్యక్షురాలు గండ్ర జ్యోతి, పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. అకాల వర్షాలతో నియోజక వర్గంలో దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, విద్యుత్ పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించాలని కోరారు. వరద ప్రభావంకు పూర్తిగా దెబ్బతిన్న మోరంచపల్లి గ్రామానికి అండగా ఉండాలని, భూపాలపల్లి మున్సిపాలిటికి ఇటీవల ప్రకటించిన నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. నూతనంగా కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసినందుకు దన్యవాదాలు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేశామని, భూసేకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. సెప్టెంబర్ 8న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవంకు కుటుంబ సమేతంగా హాజరు కావాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు.



## రెండవ రోజుకు చేరిన నిరాహారదీక్షలు

*భూపాలపల్లిరూరల్, ఆగస్టు10, ప్రభాతవార్త*



మోరంచపల్లి వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి రెండవ రోజుకు చేరాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ విశారథన్ మహారాజ్ ఆదేశాల మేరకు రెండవ రోజు దీక్షలను కొనసాగించారు. వరద బాధితులకు తక్షణ సహాయంగా లక్ష రూపాయలను ఇవ్వాలని, సర్వం కోల్పోయిన వారికి అండగా ప్రభుత్వం నిలపడాలని కోరారు. రెండవ రోజు దీక్షలకు సేవాలాల్ సంఘం జిల్లా అద్యక్షుడు సురేష్, మహిళా అద్యక్షురాలు ధరావత్ శారద, గుగులోత్ సంతోష్‌నాయక్, బానోతు మదుకర్‌నాయక్, సంఘీబావం ప్రకటించారు. రెండవ రోజు దీక్షలలో కొత్తూరి రవీందర్, మంద రమేష్, కండె రవి, దోమ్మాటి రవీందర్, పుల్ల అశోక్, చిట్యాల శ్రీనివాస్, జన్నె లక్ష్మణ్, చెన్నూరి నరసింహా, బోజ్జపల్లి మహర్షి, సుమన్ మహారాజ్, కట్కూరి సునిల్, తామర శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సిబ్బంది హర్ ఘర్ తిరంగా ర్యాలీ

*పరకాల, ఆగస్టు 10, ప్రభాతవార్త*

ఆజాదీ కా అమృత మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే హర్ ఘర్ తిరంగ కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు పరకాల తపాలా శాఖ ఉద్యోగులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ప్రధాన తపాలా కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని అన్ని ముఖ్య ప్రాంతాల గుండా సాగింది.జాతీయ జెండాను చేతపట్టుకొని ర్యాలీలో పాల్గొన్న పోస్టల్ శాఖ ఉద్యోగులు భారత్ మాతాకీ జై,హర్ ఘర్ తిరంగా నినాదాలు చేశారు.అనంతరం హెడ్ పోస్ట్ మాస్టర్ కురాకుల మొగిళి మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలు అమ్మకాలకోసం అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఆగస్టు 15న స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోస్టల్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోస్టల్ సబ్ డివిజన్ పరిధిలోని,పరకాల హెడ్ పోస్ట్ ఆఫీస్,అన్ని సబ్ పోస్ట్ ఆఫీసులు,బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా జాతీయ జెండాల అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.25 రూపాయలకే జాతీయ జెండాను అందిస్తున్నామని అన్నారు.గ్రామాలకు సమీపంలో ఉండే బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లకు వెళ్లి జాతీయ జెండాను కొనుగోలు చేసుకోవాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వతంత్ర్య దినోత్సవ పండుగను గ్రామ గ్రామాల్లో ఘనంగా జరుపుకోవాలని మొగిళి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు మల్లేష్, శశికిరణ్, మనోజ్, రతన్ సింగ్, అశోక్, దిలీప్, సంతోష్. తిలక్, నెరేళ్ల రాజు, శ్రీను, బండి సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకాన్ని రూ.ఐదు లక్షలకు పెంచాలి




<u>కురవి, ఆగస్టు10, ప్రభాతవార్త</u>

గృహలక్ష్మి పథకం కింద ఇల్లులేని వారికి ఇల్లు ఇస్తానని ప్రకటించిన ప్రభుత్వం ఈ పథకాన్ని మూడు లక్షల నుండి ఐదులక్షలకు పెంచాలని సిపియం మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య డిమాండ్ చేశారు. గురువారం ఎంపిడివో, తహాశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గృహలక్ష్మి ధరఖాస్తు గడువును ఒక నెలరోజులకు పెంచాలన్నారు. ధరఖాస్తు ఇచ్చిన ప్రతి ఒక్కరికి రశీదు ఇవ్వాలన్నారు. సిపియం నాయకులపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ కక్ష్యసాదింపు చర్యగా డబుల్‌బెడ్‌రూంల అవినీతిపై ప్రశ్నించిన నేరడ సీపియం కార్యదర్శి జంగం ఉప్పలయ్య, సామెల్, మట్టి ఉపేందర్‌తో సహా మరికొందరిపై కేసులు పెట్టి జైలుకు పంపించడం జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్యే సిపియం నాయకులపై కక్షసాదింపు చర్యలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మల్సూ ర్, చల్లగొల్ల మల్లయ్య, తగరం తిరుపతి, కృష్ణయ్య, కిషన్‌నాయక్, జ్యోతిబసు, గణేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల మహిళ సంఘం మండల కమిటీ ఎన్నిక




<u>సీరోలు, ఆగస్టు10, ప్రభాతవార్త</u>

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం సీరోలు మండల కమిటీని గురువారం నూతనంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ, జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామిలు తెలిపారు. సీరోలు మండల మహిళ అధ్యక్షురాలిగా పుడతం పద్మ, ప్రధాన కార్యదర్శిగా అంగడి ఉప్పమ్మ, కోశాధికారిగా పుట్టబంతి మమత, మహిళ వర్కిగ్ ప్రసిడెంట్‌గా పేరం సుభద్ర, ఉపాధ్యక్షులుగా చర్లపల్లి రమాదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోట ఎల్లేష్, యూత్ ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి మహేష్, కుంభం ప్రభాకర్, పుడతం మహేష్, పేరం బాబు తదితరులు పాల్గొన్నారు.

## హాలో పద్మశాలి... ఛలో కోరుట్ల....

<u>గార్ల ఆగస్టు10 ప్రభాతవార్త:</u>



ఆత్మగౌరవ నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికార సాధన కోసం ఈనెల 13న కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి(పద్మశాలీ ఆత్మగౌరవసభ)కు రాజకీయ పార్టిలకు అతీతంగా కుటుంబ సభ్యులంతా కదిలి కోరుట్ల సభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ కోరారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు పద్మశాలి సమాజంలోని ప్రతిఒక్కరు ఇంటి నుండి రోడ్డుపైకి వచ్చి న్యాయం కోసం ఎలుగెత్తి చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆత్మగౌరవ నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల ఆత్మగౌరవాన్ని నిలుపుకుందామన్నారు. సామాజికంగా, ఆర్థికంగా సాంస్కృతికంగా సృజనాత్మకతకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, అన్ని రంగాల్లో పద్మశాలీలు ప్రముఖ పాత్రపోషిస్తు రాజకీయరంగంలో మాత్రం వెనకబాటు తనానికి లోనవుతున్నామని ఆవేధనవ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రసాధనకోసం తొలిదశ, మలిదశ ఉద్యమంలో ఆనాడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ క్యాబినెట్, మంత్రి పదవికి రాజీనామా చేశారని, ఆలే నరేంద్ర రాష్ట్రసాధన కోసం కేంద్రమంత్రి పదవీకి రాజీనామ చేశారని, ఉద్యమాల కోసం ఎనలేని త్యాగాలు చేసిన ఘనత పద్మశాలిలకు ఉందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో వనం ఝాన్సిరాణి ప్రముఖపాత్ర పోషించగా, సిరిపురం యాదయ్య ఉస్మానియా యూనివర్సిటీ వద్ద ఆత్మత్యాగం, వేలాదిమంది పద్మశాలీలతో నిజాం కాలేజీ మైదానంలో పద్మశాలి యువగర్జన సభ, తెలంగాణ సకలజనుల సమ్మేలో పద్మశాలీలమంతా మగ్గాలు రాట్నాలను రోడ్లపై ప్రదర్శించి ఉద్యమించి ఎక్కువ త్యాగాలు చేసి అత్యధికంగా నష్టపోయింది పద్మశాలీలేన్నారు. రాష్ట్రంలో మనకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అంటరాని తనాన్ని రూపుమాపడానికి ప్రతి పదన్మశాలి బిడ్డ నడుంబిగించి కదంతొక్కాలని, మనమంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కోరుట్లలో జరుగు పద్మశాలీ ఆత్మగౌరవ సభకు అత్యధికంగా కదిలి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గౌరవ అద్యక్షులు కోట ఉత్తరయ్య, నాయకులు చిలకనర్స య్య, చిలక శ్రీనివాస్, జంగంశ్రీనివాస్, వీరబత్తిని శ్రీనివాస్, తదితరులున్నారు.

## మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్‌ఫోరం నూతన కమిటీ ఎన్నిక

<u>మహబూబాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త</u>





టి.యన్.జి.ఓ అనుబంధం తెలంగాణ ఎంప్లాయిస్ సెంట్రల్‌ఫోరం జిల్లా నూతన కమిటీని గురువారం రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, కోకన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్రకమిటీ సభ్యులు వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరిపెడ మున్సి పల్ మేనేజర్‌గా ఉన్న మురళీకృష్ణను ఫోరం జిల్లా అధ్యక్షునిగా, మహబూబాబాద్ బిల్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న సింగురమేష్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 18మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి మహబూబాబాద్ మున్సి పల్ కమీషనర్ ప్రసన్నరాణి, మరిపెడ కమీషనర్ రాజులతో పాటు ఉద్యోగులు అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు మున్సి పాలిటిలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా చరణ్‌గౌడ్

<u>మహబూబాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త</u>



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన పెరుమాండ్ల చరణ్‌గౌడ్ ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యాడు గురువారం ఆయన మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బాలమూరి వెంకట్, రాష్ట్ర ఇంచార్జ అక్షయ్‌లాకర్, మార్క అభినవ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డాక్టర్ మురళీనాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. నామీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను తూచతప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో బిజెపి విధానాలను ప్రతిఘటించాలి



<u>మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు10, ప్రభాతవార్త</u>

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ప్రతిఒక్కరు ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మహాపడావ్‌లో భాగంగా కార్మికసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పౌరులకు ఉన్న ప్రాథమిక హక్కులను సైతం పాతరెస్తుందన్నారు. కుల,మతాల పేరుతో విద్వేశాలను రెచ్చగొడుతుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను, మతోన్మాద విధానాలను కార్మికలోకం ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారథి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శులు బిల్లకంటి సూర్యం, హెచ్.లింగన్న, శ్రీధర్, కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, యస్.కె మధార్, కొత్తపల్లి రవి, చంద్రమౌళి, రాజమౌళి, నాగన్న, మల్లయ్య, మల్లేశం, శ్రీనివాస్, భాస్కర్, శ్రావణ్‌లతో పాటు వివిధ రంగాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.





మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు



## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



<u>మరిపెడ, ఆగస్టు10, ప్రభాతవార్త</u>

గ్రామాలతోపాటు మారుమూల గిరిజన తండాల సంపూర్ణ అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం గుడిపూడి నవీన్‌రావు అతిధిగృహంలో ఎల్లారిగూడెం, జరుపులతండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు విశేష కృషిచేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ఆయా గ్రామాల ప్రజలు శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజనులు సంపూర్ణంగా సాంఘిక, ఆర్ధిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందడానికి 500జనాభా కలిగిన గిరిజన తండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. చిన్న గ్రామపంచాయతీలతోనే అభివృద్ధి సాద్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, బీచురాజుపల్లి సర్పంచ్ నాతి కృష్ణ, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ శిఖరం శివశంకర్

<u>మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు10, ప్రభాతవార్త</u>



భారత సామాజిక న్యాయశిఖరం పుంజల శివశంకర్ అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నాడు. గురువారం బిసికాలనీలో శివశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాంశెట్టి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించిన శివశంకర్ పట్టుదలతో 1952లో న్యాయశాస్త్ర విద్యను చదివి 1980లో సికింద్రబాద్ నుండి కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికయ్యాడన్నారు. 1972లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 25శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలకభూమిక పోషించాడన్నారు. 30శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి బిసి బతుకుల్లో వెలుగులు నింపాడని కొనియాడారు. శివశంకర్ పోరాటంతోనే బిసిల్లో ఎబిసిడి వర్గీకరణ జరిగి నిమ్న కులాలకు న్యాయం జరిగిం దన్నారు. ఆయన చూపిన బాటలో నడువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువనేతలు పిట్టల శ్రీకాంత్‌పటేల్, రామరాజుఉపేందర్ పటేల్, రావిశెట్టి చంద్రశేఖర్‌పటేల్, మైదం వీరన్న, బాషికార్ల రవి పాల్గొన్నారు.

## ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనాన్ని అమలు చేయాలి



<u>మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు10, ప్రభాతవార్త</u>

ఆశావర్కర్‌లకు ఇచ్చే వేతనాన్ని ఫిక్స్‌డ్ వేతనంగా మార్చి అమలు చేయాలని బిఆర్‌టియు అనుబంధం తెలంగాణ గ్రామీణ ఆరోగ్యకార్యకర్తల సంఘం గౌరవ అధ్యక్షురాలు మారెపల్లి మాధవి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రి నుండి ర్యాలీగా వెళ్లి డియంహెచ్‌వోకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతూ.. ఆశా వర్కర్‌లకు పనిబారం తగ్గించాలని, ఆశావర్కర్‌లు డెలివరి కేసులతో వచ్చిన సమయంలో ఆశలకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. జీవితభీమా సౌకర్యం కల్పించాలని, ఒపి డ్యూటీలు సబ్‌సెంటర్‌లలో వేయించకూడదన్నారు. ఇప్పటికైనా సంబందిత సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక, ప్రధాన కార్యదర్శి మహేశ్వరి, వర్కింగ్ ప్రసిడెంట్ పి.రజిని, ఉపాధ్యక్షురాలు అనిత, సహాయ కార్యదర్శి వినోద, కాలేశ్వరి, ఉపేంద్ర, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత లేగదూడెల పంపిణీ : మహేష్ ఆగర్వాల్

## గోమయంతో తయారైన రాఖీలు మేలు

ఇనుగుర్తి, ఆగష్టు 10, ప్రభాతవార్త

మండలంలోని కోమటిపల్లి గ్రామంలో మహాలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో ఉచిత లేగదూడెలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ....వచ్చే రాఖీ పర్వధినాన్ని పురష్కరించుకుని ఏలాంటి వాతవరణ కాలుష్యం లేని గోవుల మయంతో వాటిలో వివిద రకాల విత్తనాలను సేకరించి రాఖీలో బంధించి రాఖీలను గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో వందలాధి మందితో తయారుచేయించిన రాఖీలను ఉచితంగా అందచేస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఈ రాఖీలను వాడటం వలన వాతవరణ కాలుష్యం లేకుండా ఉండటంతోపాటు రాఖీలను కట్టుకుని వాడిపడేసిన తరువాత రాఖీల్లో ఉన్న విత్తనాలు భూమిపై అందులో ఉన్న విత్తనాలు మొలకెత్తుతాయని, దీనితో మొక్కలను పెంచిన వారవౌతమన్నారు. ప్రతి ఒక్కరు రాఖీ పండుగకు



ఈ రాఖీలనే వాడటం మంచిదని సూచించారు. అదే విదంగా కోమటిపల్లి గ్రామానికి చెందిన 10మంది రైతులకు ఉచితంగా 20 లేగదూడెలను పంపిణీ చేశామన్నారు. రైతులకు లేగదూడెలను పంపిణీ చేయడంలో గోశాల ఉదేశ్యం ఏమంటే వ్యవసాయానికి లేగదూడెలు ఉపయోగపడటంతోపాటు వాటిద్వార పేడతో సహజ ఎరువు తయారైన పెంటతో వ్యవసాయంలో పంటదిగుబడి ఉపయోగపడి రైతులు అర్ధికంగా అభివృద్ధి చెందాలన్నది గోశాల లక్ష్యం అన్నారు. ఇప్పటికే వరంగల్, మహాబాద్ జిల్లాల్లో వందలాది మంది రైతులకు ఉచిత లేగదూడెలను పంపిణీ చేశామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలం యాకయ్య, వార్డు సభ్యులు, గ్రామ రైతులు, గోశాల నిర్వాహకులు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై ప్రయాణికుల అవస్థలు ..!!

-మేడారం మీదుగా నడుస్తున్న బస్సులు, పెద్ద వాహనాలు

-పసరా నుండి తాడ్వాయి మధ్యలో నడవని వాహనాలు

-గుండ్లవాగు వంతెనకు పగుళ్ళతో పొంచిఉన్న ప్రమాదం

-మరమ్మత్తులు చేస్తేనే మళ్ళీ రవాణాకు వెసులుబాటు

-20 రోజులుగా బస్సులు నడవక ఆర్టీసీకి ఎంతో నష్టం



మేడారం, ప్రభాతవార్త :

హైవేపై వాహనాలు నడవకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కుండపోత వర్షాల కారణంగా పసరా సమీపంలోని గుండ్లవాగు వంతెనకు కృంగింది. జలగలంఛ వంతెనపై రోడ్డంతా కొట్టుకుపోయింది. దీంతో హైవే రోడ్డుపై



వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో అధికారులు కదిలారు. జలగలంఛ వంతెనపై రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తు పనులు చేపట్టారు. కానీ గుండ్లవాగు వంతెనకు ప్రమాదం పొంచి ఉంది. ఈ క్రమంలో వాహనాలు నడపరాదని అధికారులను మంత్రి సత్యవతి రాథోడ్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఇప్పటి వరకు వాహనాలను నడపడం లేదు. ఈ క్రమంలో ప్రయాణికులు అవస్థలు పడాల్సి వస్తుంది. మారుమూల గ్రామాల నుండి పట్టణాలకు వెళ్ళే విద్యార్థులు, మహిళలు, రైతులు, ఉద్యోగులు, నిత్యావసర పనులకు వెళ్ళాలంటే ఇబ్బందులు పడుతున్నారు.




**-వాహనాల కోసం రోడ్డుపై పడిగాపులు :** వాహనాల కోసం ప్రయాణికులు రోడ్లపై పడిగాపులు కాస్తున్నారు. ఎండలో నిలబడి ఉండడం మూలంగా చిన్న చిన్న వాహనాలు రాకపోకలతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. మేడారం వెళ్ళే క్రాస్ రోడ్డు వద్ద బస్సుల కోసం గంటల తరబడి నిలబడి ఉంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా ప్రయాణికులతో రోడ్డంతా రద్దీగా ఉంటుంది. పోలీసులు, ట్రాఫిక్ జామ్ లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. తాడ్వాయి ఎస్సై ఓంకర్ ఆధ్వర్యంలో ప్రతి రోజు పోలీసులు సేవలందిస్తున్నారు.

**-మేడారం నుండి నడుస్తున్న బస్సులు :** ప్రస్తుతానికి బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు మేడారం నుండి తరుపుతున్నారు. పెద్ద పెద్ద వాహనాలు కూడా తాడ్వాయి మీదుగా మేడారం, నార్లాపురం, పసరాకు చేరుకుంటున్నాయి. ఇబ్బందులు ఎన్ని రోజులు పడాల్సి వస్తుందోనని ప్రయాణికులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని పసరా వంతెనను తొందరగా మరమ్మత్తులు చేపిస్తే ఇబ్బందులు తొలగుతాయని అంటున్నారు.

# తొర్రూరు వార్త

## షరతులు లేకుండా గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

నర్సింహులపేట, ఆగష్టు 10, ప్రభాతవార్త



ఏలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి గృహాలక్ష్మి పథకం అమలు చేయాలని సిపిఎంఎల్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి వీరన్న అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి అందచేసిన అనంతరం మాట్లాడుతూ.... ప్రస్తుతం వ్యవసాయ సీజల్లో గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆదావుడిగా 10వ తరీఖులోపే ధరఖాస్తు చేసుకోవాలనడంతో అనేక మంది నిరుపేదలు ఈ పథకానికి దూరం కానున్నానన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పునరాలొచించి గడును పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండపెల్లి వెంకటేశ్వర్లు, పివైఎల్ నాయకులు శ్రీనివాస్, పుల్లయ్య, వెంకన్న రాంనర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణలో ఆర్థిక ప్రగతి సాధించాలి

రాయపర్తి, ఆగష్టు 10, ప్రభాతవార్త



కుట్టు మిషన్ శిక్షణలో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలనీ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు అన్నారు. మండలంలోని కాట్రపల్లి, రాయపర్తి, తీర్మాలాయపల్లి గ్రామాలలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను గురువారం ఆమె సందర్శించి శిక్షణ తీసుకుంటున్న మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారి శిక్షణ తీసుకున్న రికార్డులను పరిశీలించారు. వారి వెంట ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, నాయకులు, ముద్రబోయిన వెంకన్న, కొమ్మురాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేసిన వైద్య సిబ్బంది

ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త

ప్రాథమిక కేంద్రం కొయ్యూరు హెల్త్ వెల్నెస్ సెంటర్ గోగుపల్లి పరిధిలో గల రామన్న గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్ వాడీ కేంద్రంలో ఆగష్టు 3వ తేదీన జరిగిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం రోజు హాజరు కానీ విద్యార్థులకు గురువారం అల్బెందాజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది. తరువాత పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత నులిపురుగుల ద్వారా సంక్రమించే వ్యాధులు రాకుండా నివారించే జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి డాక్టర్ సుచరిత పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఎస్‌ను రద్దు చేయాలి



**కొత్తగూడ ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని సిపిఎస్ సంఘం జిల్లా బాధ్యులు నీలం రమేష్, మండల అధ్యక్షులు వాసం ప్రభాకర్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన హైదారాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబాషన్ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పలు పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 తేది నుండి రాష్ట్రంలో అమలువుతున్న కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు సామాజిక ఆర్థిక భద్రతను కొల్పోయి రిటైర్మెంట్ అనంతరం దుర్భంరమైనటువంటి జీవితాన్ని గడుపుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విధానాన్ని తక్షణమే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగుల ఐక్య పోరాటం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ ను మంజూరు చేసిందని, ప్రభుత్వం రిటైర్మెంట్ పెన్షన్ కోసం పెద్దఎత్తున పోరాటం చేసి ప్రభుత్వాన్ని మెప్పించి పాత పెన్షన్ పునరుద్ధరించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సువర్ణపాక కృష్ణ, కోశాధికారి లక్ష్మణ్, రాజేంద్ర, పెనుక లక్ష్మయ్య, బూర్క సుజాత, బిజ్జ అశోక్, సూర్యనారాయణ, రాకేష్ శర్మ తదితరులు ఉన్నారు.




## గృహలక్ష్మి కొరకు ఐదు వేల మంది

**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

గృహలక్ష్మి పథకం కింద లబ్ది పొందేందుకు మండలంలో పెద్దెత్తున ధరఖాస్తులు అధికారుల చేతికి అందాయి. మూడు రోజులుగా స్థానిక తహసిల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ ధరఖాస్తులను స్వీకరించారు. తొలి విడతగా ధరఖాస్తుల అందజేతకు గురువారం చివరితేదీగా ప్రభుత్వం ప్రకటించడంతో రెండు రోజులుగా తమ ధరఖాస్తులు అందజేసేందుకు వివిధ గ్రామాల ప్రజలు పోటీ పడ్డారు. మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం వరకు సుమారు 5వేల మంది ధరఖాస్తుదారులు తమ ధరఖాస్తులను అధికారులకు అందజేసినట్లు తెలిసింది. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మూడు కౌంటర్ల ద్వారా చివరితేదీ నాటికి 2240 ధరఖాస్తులు అందినట్లు తెలుస్తుండగా తహసిల్ కార్యాలయంలో మరో 2500 మంది తమ ధరాఖాస్తులు అందజేసినట్లు సమాచారం. తొలి విడతగా మండలానికి 600 గృహాలు మంజూరు చేసే పరిస్థితి ఉన్నట్లు అధికార పార్టీ వర్గాలు చెపుతుండగా ధరఖాస్తులు దాదాపు 8 రేట్లు ఎక్కువగా అందిన పరిస్థితిలో లబ్దిదారుల ఎంపిక అధికార యంత్రాంగానికి తలనొప్పిగానే మరే పరిస్థితి ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. అయితే గృహలక్ష్మి దా ్వరా లబ్ది పొందేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకుంటే చాలా మంది ధరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని కూడా చెప్పుకుంటున్నారు.

## బొద్దుగొండలో వ్యవసాయ అనుభవ కార్యక్రమం



**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మండలంలోని బొద్దుగొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు గురువారం సందడి చేసారు. వరంగల్ వ్యవసాయ కళాశాలకు చెందిన అగ్రికల్చర్ బిఎస్‌సి ఆఖరి సంవత్సరం విద్యార్థులు గురువారం ఆ గ్రామంలో వ్యవసాయ అనుభవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం (పిఆర్ఎ) సదస్సును నిర్వహించి వనరులు, వివిధ రకాల పంటలు, ప్రాధాన్యత ర్యాంకింగ్, వ్యవసాయ కాలచక్రం, టైంలైన్ తదితరాల గురించి రైతులకు మ్యాపుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎంపిటిసి కవితవెంకన్న, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం బలరాం, మల్యాల కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతిలతో సైంటిస్టులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన జెడ్పీటీసి



**కేసముద్రం, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో జెడ్పీ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులను కేసముద్రం జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటి సభ్యుడు రవిచందర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి రావల నవీన్‌రెడ్డి, పార్టీ నాయకులు పరేటి సత్తయ్య, వార్డు సభ్యులు మల్లయ్య, దశరథం, శ్రీను, రామ్మూర్తి పాల్గొన్నారు.

## బస్ పాసులు అందించిన జడ్పీ చైర్మన్

**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**

ములుగు, ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపోలో జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి జిల్లాకు చెందిన 115 మంది నిరుపేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఆర్టీసీ బస్ పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఎంతో పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అనుచరులకే అందిన బీసీ బంధు!

### అర్హులకు దక్కని ఆర్థిక సహాయం!

**పరకాల- ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గంలో బందు ఆర్థిక సహాయంలో అవకతవకలు జరిగాయని దరఖాస్తులు చేసుకున్న బీసీ కులవృత్తుల వారు ఆరోపిస్తున్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 300ల మంది లబ్ధిదారులకు బీసీ బందు చెక్కులు పంపిణి చేశారు. అందులో అర్హులైన చేతివృత్తుల వారిని ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన తమ అనుచరులకే చెక్కులు అందించారని ఆరోపిస్తున్నారు. కాగా తమను ఎంపిక చేశారని ఆశతో వచ్చిన దరఖాస్తుదారులు నిరసించి అక్రోశం వ్యక్తం చేస్తున్నారు. చెక్కుల పంపిణి చేస్తున్నవారిని దరఖాస్తుదారులందరు క్యాంప్ కార్యాలయానికి తరళివచ్చారని అయితే మీరందరు ఎందుకు వచ్చారని ఎంపికైన వారికి సమాచారం అందించామని అక్కడు ఉన్న పరకాల పురపాలక సంఘం వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, వారిని బయటికి పంపించాలని దరఖాస్తు దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న తమను నమ్మించి మోసం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మండలాలకు చెందిన బీసీ వర్గాల వారికి బీసీ బందు చెక్కులు పంపిణి చేశారు. అయితే ఆ లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలులు లేరని చెక్కులు రాని అర్హులు ఆరోపిస్తున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బలరాంనాయక్



**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మండలంలోని అప్పరాజుపల్లి, సీతానాగారం గ్రామాల్లో మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ నాయకుడు పోరిక బలరాంనాయక్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. సీతానాగారం, అప్పరాజుపల్లి గ్రామాల్లో మృతి చెందిన చెన్న వెంకటలక్ష్మి, వాగులపాటి భద్రయ్య, మేరాడం జగదాంబలు మృతి చెందగా వారి పార్థీవ దేహాలను సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్‌తో పాటు కత్తి స్వామి, శ్రీపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారంలోని గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో 2023- 24 సంవత్సరానికి ప్రథమ సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకీ బీఎస్సీ, బీ జెడ్సి (కంప్యూటర్), ఎంపీసీఎస్, బీకామ్, బీఏ కోర్సులలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి. శివ కళ్యాణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 11 నుండి 20వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకొని సంబంధిత సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ : 78978905817, 9110737231, 8639191245 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# మృతుడి కుటంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు నాగెల్లి సందీప్ అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమేరకు గురువారం యువకుడి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే సందీప్ ప్లెక్సీ వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయమందించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర నాయకుడు భరత్ కుమార్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసింతో ఆ పార్టీ నాయకులు

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కొండాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులను పరిశీలించారు. నీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదులు, మధ్యాహ్నం అందిస్తున్న జావా, చదువు, ఆ స్కూల్ ఆవరణంలోని పరిస్థితులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నాయని అన్నారు. మన ఊరు మనబడి పథకం కింద 721 కోట్లతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో సకల వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు గొప్పగా అలవడుతుందని, సుశిక్షితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారనీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలనీ కోరారు. సీఎం కేసిఆర్ చొరవతో ప్రభుత్వ పాఠశాలలో బాల బాలికలకు మంచి విద్య అందించడమే కాకుండా, ఆరోగ్య పరిరక్షణకు రాగి జావా అందిస్తున్నామని అన్నారు. అనంతరం రాగిజావా నాణ్యతను పరిశీలించిన మంత్రి బాల బాలికలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదాటి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.





## పాతముగ్దుంపురం విలీనం వైపు వడివడిగా అడుగులు

### అన్యాయంగా విడదీశారంటూ నాడు ఆందోళన
### తిరిగి విలీనం చేస్తానంటూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే హామీ
### ప్రతిపాధనలు వెల్లడంతో ప్రక్రియ వేగవంతం
### విలీనం అవుతుండటంతో గ్రామస్తుల సంతోషం

**చెన్నారావుపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

నాడు చెన్నారావుపేట మండలం నుండి విడిపోయిన పాతముగ్దుంపురం గ్రామం తిరిగి విలీనం అయ్యేందుకు మార్గం సుగుమం అవుతుంది. మండల కేంద్రాన్ని కలిసి ఉండే గ్రామాన్ని అన్యాయంగా విడదీశారంటూ గతంలో గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గత, ప్రస్తుత నేతలు చేస్తున్న ప్రయత్నాలు పట్టుదలతో ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది. తాజాగా ప్రభుత్వం నుండి ప్రతిపాధనలు సంబంధిత రెవిన్యూశాఖకు వెల్లడంతో విలీనం మరో ముందడుగు వేయగా దీంతో గ్రామస్తులు స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా నూతన జిల్లాలు, మండలాల ఏర్పాటులో భాగంగా 2016 డిసెంబర్‌లో ముగ్దుంపురం రెవిన్యూ గ్రామంలో కలిసి ఉండే పాత ముగ్దుపురం గ్రామంతో పాటు గురిజాల, గుర్రాలగండిరాజపల్లి గ్రామాలు నర్సంపేటలో సూరిపల్లి,అమీన్‌పేట గ్రామాలు నెక్కొండ మండలంలో విలీనం అయ్యాయి.

**అన్యాయంగా విడదీశారంటూ నాడు గ్రామస్తుల ఆందోళన....**

కాగా కలిసి ఉండే గ్రామాన్ని అన్యాయంగా విడదీశారంటూ గ్రామస్తులు నాడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామపంచాయతీ తీర్మాణం లేకుండా గ్రామ సభ ఏర్పాటు చేయక ఇలా విడగొట్టడం అన్యాయమని వారు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తిరిగి చెన్నారావుపేటలోనే విలీనం చేయాలంటూ పట్టుబట్టారు. ఇందుకు నాటి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సైతం గ్రామస్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రిన్సిపాల్ సెక్రటరీల స్థాయిలో తనవంతు కృషి చేశారు.

**తిరిగి విలీనం చేస్తానంటూ ఎన్నికల ముందు పెద్ది హామీ...**

కాగా గ్రామ సమస్యపై గ్రామస్తులంతా ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి దూరభారం అవుతుందని ఇదే మండలంలో కొనసాగుతామంటూ గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తిరిగి మండలాన్ని విలీనం చేస్తానంటూ నాడు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో హామి ఇచ్చారు. ఎమ్మెల్యే ఇచ్చిన ఆదేశం మేరకు ఎన్నికలు లేకుండానే గ్రామ పంచాయతీ టిఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌గా ఏకగ్రీవం చేసుకొని మరోసారి ఎమ్మెల్యేను సంప్రదించారు. నాటి నుండి ఈ ప్రక్రియ అలానే ఉండిపోయింది. దీంతో మండల కేంద్రంలో ఉన్న తమ గ్రామం గ్రామాన్ని వదిలి దూరంలో ఉన్న నర్సంపేటకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాలకులు మారిన తమ గ్రామ సమస్య ఇలానే ఉందని పేర్కొంటున్నారు.

**తాజా ప్రతిపాధనలతో విలీనంపై పురోగతి...**

కాగా నాడు ఇచ్చిన హామికి కట్టుబడిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి విలీన ప్రక్రియపై దృష్టి సారించారు. ఎన్ని ఇబ్బందులు తిరిగి గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలోనే విలీనం చేయాలనే ప్రయత్నాలు విలీనం చేశారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి విలీన ప్రక్రియకు సంబంచిన ప్రతిపాదన పత్రాలను రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరికి అందించారు. దీంతో మరికొంత సమయం పట్టినప్పటికి విలీనం మాత్రం కచ్చితంగా జరుగుతుందని అధికార పార్టీ నేతలు కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**విలీనం అవుతుండటంతో గ్రామస్తుల సంతోషం....**

కాగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే విలీన ప్రక్రియ వేగంగా ముందుకు సాగడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 7 సంవత్సరాల నిరీక్షణకు తెరపడనుందంటున్నారు. ఈ పూర్తి విలీన ప్రక్రియ మరికొంత సమయం పట్టినప్పటికి పూర్తి స్థాయిలో జరగాలని వారు కోరుకుంటున్నారు. దీనిపై తమకు సంబంధిత ఉన్నతాధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉందన్నారు. ఏదేమైన విలీన ప్రక్రియ ముందడుగు వేయడం పట్ల గ్రామస్తులు పార్టీలకతీతంగా స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## జంగేడు టూ గొర్లవీడు రహదారికి బ్రేక్..!

### ఇటీవల కురిసిన భారీ వర్షానికి తెగిపోయిన రోడ్డు
### తాత్కాలిక మరమ్మత్తు చర్యలు చేపట్టని అధికారులు, పాలకులు
### రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాల ప్రజానీకం



**భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన భారీ వర్షానికి తెగిపోయిన రోడ్డుకు కనీసం తాత్కాలిక మరమ్మత్తులు కరువయ్యాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏరనపడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని జంగేడు నుంచి గొర్లవీడుకు వెళ్లే రహదారి మధ్యలో వడ్లోనివాగు సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డు మొత్తంగా తెగిపోయింది. ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికి ఇప్పటి వరకు అధికారులు గానీ, పాలకులు గానీ తాత్కాలిక చర్యలు చేపట్టలేదు. దీంతో ఆ రహదారి రాకపోకలకు పూర్తిగా బ్రేక్ పడింది. భూపాలపల్లికి రావాలాన్నా.. వెళ్లాలన్నా.. జంగేడు నుంచి గొర్లవీడు, నేరుడుపల్లి, ఆన్‌సాన్‌పల్లి, నాచారం, తాడ్వాయి గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరంగా దగ్గరగా ఉండేవి. ఈ రహదారి వెంట వెళితే కేవలం 11 కిలో మీటర్లలోనే ఆయా గ్రామాల ప్రజలు వారివారి గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో కొంపెల్లి మీదుగా వెళ్లాల్సి వస్తోంది. ఈ రహదారి వెంట వెళితే 16 కిలో మీటర్ల దూరంలో ఆయా గ్రామాలు ఉన్నాయి. వీటితో పాటు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగించే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాగా,వర్షాలు కురిసి ఇన్నాళ్లు అవుతున్నా అటు అధికారులు గానీ.. ఇటు పాలకులు గానీ పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు చేసి రహదారి రాకపోకలు సాగేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ గణను పారదర్శకంగా నిర్వహించాలి



**మహబూబాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త**

వ్యవసాయ గణన పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి అలసత్వం లేకుండా ప్రతీ కమతంను సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన 11వ వ్యవసాయ గణన శిక్షణను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ గణన అనేది అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి వాళ్ల పరిధిలో నిర్దేశించిన సమయం పూర్తి చేయాల్సిందిగా సూచించారు. ఈ గణన వ్యవసాయస్థూల ఉత్పత్తిని నిర్ధారించుటకు ఉపయోగపడుతుందని ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారిని వారి క్లస్టర్ పరిధిలో గణన చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా సూపర్‌వైజర్‌గా ఎం.పి.ఎస్.వోలను, మండల వ్యవసాయ అధికారులను చార్జ్ ఆఫీసర్‌గా నియమించడం జరిగిందని సంబందిత అధికారులు గణన ప్రక్రియను సమర్ధవంతంగా పారదర్శకంగా జరిగేలా మానిటర్ చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.ఛత్రునాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి సబ్బారావు, ఎస్‌తో ఎడిఏలు లక్ష్మినారాయణ, శోభన్‌బాబు, రాజనరేందర్, టెక్నికల్ ఎవో సారయ్య, మండల వ్యవసాయ అధికారులు, ఎఈవోలు, ఎంపిఎస్‌వోలు పాల్గొన్నారు.

## ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను అభినందించిన కలెక్టర్



**ములుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**

గత నెలలో వచ్చి వరదలతో అతలాకుతలమైన లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను ఎంతో రిస్క్యూ తీసుకొని కాపాడిన ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్‌లో గురువారం అభినందించారు. సహాయ చర్యల అనంతరం కమాండింగ్ అధికారి కార్యాలయ పర్దీప్ కుమార్, పింటు నంది నేతృత్వంలోఓని 23 సభ్యులతో కూడిన ఎన్డీఆర్‌ఎఫ్ బృందాన్ని కలెక్టర్ రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి కలెక్టర్ మెమోంటోలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కురిసిన భారీ వర్షాల్లో చిక్కుకున్న వందలాది మంది ప్రజలను ప్రాణాలకు తెగించి కాపాడారని తెలిపారు. ములుగు జిల్లా పోలీసులు, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు, రెవెన్యూ శాఖల సహకారంతో ములుగు జిల్లా ప్రజలు పెను ప్రమాదం నుండి తప్పించుకున్నారని అన్నారు. పర్ధీప్ కుమార్ మాట్లాడుతూ ఎలిసెట్టిపల్లి, ముత్యం ధారా, మేడారం, కొండాయి, మల్యాల, జంపన్నవాగు వద్ద హై పవర్ బోటులో ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు వెళ్లి చాలా మందిని రక్షించారని తెలిపారు. మేడారంలో 18 మంది చెట్టుమీద ఉండగా వారిని రక్షించామని, కొండాయిలో మృతి చెందిన 8 మంది మృత దేహాలతో పాటు కుటుంబ సభ్యులను వాగు దాటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఓఎస్‌డి అశోక్ కుమార్, కలెక్టరేట్ ఇంచార్జీ ఏఓ ప్రసాద్, ఎన్డీఆర్‌ఎఫ్ 23 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఎవరు ఆపదలో ఉన్నా స్పందిస్తా : నాగుర్ల వెంకన్న

**నడికూడ,ప్రభాతవార్త:**

పరకాల నియోజక వర్గంలో ఎవరు ఆపదలో ఉన్నా స్పందించి సాయం చేస్తానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగర్ల వెంకన్న అన్నారు. నడికూడ మండల నర్సక్కపల్లి గ్రామానికి చెందిన లటికె శ్రీనివాస్ తండ్రి లటికె రాజయ్య అనారోగ్యంతో ఎంజిఎమ్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఎంజిఎమ్ హస్సిటల్‌లో రాజయ్యను పరామర్శించారు.ఆయన ఆరోగ్యంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు.ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటానని ఎటువంటి సహాయం కావాలన్నా నన్ను సంప్రదించవచ్చని తెలిపారు. నాగుర్లతో పాటు చిరంజీవి,శ్రీకాంత్ పాల్గొన్నారు.